శుక్రవారం
FRIDAY
15.11.2024
సంపుటి: 16
సంచిక: 89
వెల రూ.6.00
పేజీలు: 8
PAGES: 8
హైదరాబాద్
HYDERABAD

సమగ్ర కథనాలు, ఈ పేపర్ కోసం స్కాన్ చేయండి

ఋషి

ధర్మం కోసం అక్షర తపస్సు తెలుగు దినపత్రిక

శ్రీకృష్ణుడి మాట

కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన

ఒక వ్యక్తి తాను నిర్వహించాల్సిన విధులను తప్పనిసరిగా నిర్వహించాలి కానీ ఆ చర్యలకు ఫలాలను పొందే అర్హత కలిగి ఉండడు.

(నిర్దిష్ట చర్యల వల్ల మనకు కలిగే ఫలితాలు, లాభాలపై దృష్టి పెట్టడం కంటే మనకున్న బాధ్యతలు చర్యలపై దృష్టి పెట్టాలి. ప్రజలు ఏకాగ్రతతో, చిత్తశుద్ధితో పనిచేయాలి. ఏ పనైనా ఎటువంటి ఫలితం ఆశించకుండా చేయాలి)

ముహూర్తం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు కార్తీక మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:24 సూర్యాస్తమయం - సా. 5:36 తిథిజ పౌర్ణమి రా. 2:58ం వరకు సంస్కృత వారం భృగు వాసరః నక్షత్రం భరణి రా. 9:55 వరకు యోగం వ్యతిపాత ఉ. 7:24 వరకు కరణం విష్టి సా. 4:39 వరకు బవ రా. 2:58ం వరకు వర్జ్యం ఉ. 8:41 నుండి ఉ. 10:07 వరకు దుర్ముహూర్తం ఉ. 8:39 నుండి ఉ. 9:24 వరకు మ. 12:23 నుండి మ. 1:07 వరకు రాహుకాలం ఉ. 10:36 నుండి మ. 12:00 వరకు యమగండం మ. 2:48 నుండి సా. 4:12 వరకు గుళికాకాలం ఉ. 7:48 నుండి ఉ. 9:12 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:48 నుండి తె. 5:36 వరకు అమృత ఘడియలు సా. 5:38 నుండి రా. 7:04 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:38 నుండి మ. 12:23 వరకు

Published From HYDERABAD || www.rhushinews.com facebook: rhushinews twitter: rhushinews instagram: rhushinews

5000 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి

- విద్యాశాఖకు బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు
- రాష్ట్రం ఏర్పడ్డాక తొలిసారి బాలల దినోత్సవం
- హాస్టళ్లలో ఫుడ్‌పాయిజనింగ్ జరిగితే చర్యలు
- ఎల్బీ స్టేడియంలో బాలల దినోత్సవంలో రేవంత్

హైదరాబాద్, నవంబర్ 14: రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవలే హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి. బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం. ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పదోన్నతులు ఇచ్చాం, బదిలీలు చేశాం. 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించామని సీఎం తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కలలను నిజం చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి -తరువాయి 2 వ పేజీలో...

మోదీకి డొమినికా అత్యున్నత పురస్కారం

భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కామన్వెల్త్ ఆఫ్ డొమినికా తమ దేశ అత్యున్నత జాతీయ అవార్డును ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ ప్రభుత్వం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. కొవిడ్ సమయంలో డొమినికాకు భారత్ అందించిన సహకారాన్ని గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేయనున్నట్లు తెలిపింది. ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి మోదీ విశేష కృషి చేశారని కొనియాడింది. వచ్చేవారం గయానాలో జరిగే ఇండియా-కరికోమ్ సదస్సులో ఆ అవార్డును ప్రదానం చేయనున్నట్లు వెల్లడించింది.

తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్

- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న రెండు పార్టీలు
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం దుర్మార్గం
- ప్రధానికి స్వాగతం పలకని వారు మాకు పాఠాలు చెబుతారా
- మీడియా సమావేశంలో మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,నవంబర్14: తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ తదితరులపై మండిపడ్డారు. గతంలో అధికారంలో ఉండగా ప్రధాన మంత్రి రాష్ట్రానికి వస్తే స్వాగతం పలకలేని మొఖాలు ఇవాళ మేమేం చేయాలో చెప్తయా.. అని కిషన్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికేట్ మాకు అక్కర్లేదని అన్నారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించారు. అందుకే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం చేస్తోందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని... గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందని ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని కిషన్ రెడ్డి అన్నారు. అవినీతి ఎక్కడ జరిగినా విచారణ -తరువాయి 2 వ పేజీలో...

విజయనగరం స్థానిక ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రద్దు

విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రద్దయ్యింది. కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌ను రద్దు చేయడంతో ఈమేరకు ఉప ఎన్నిక నిలిచిపోయింది. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురామరాజుపై మండలి చైర్మన్ అనర్హత వేటు వేశారు. అయితే, తనపై అనర్హత వేటు నిర్ణయాన్ని రఘురామరాజు హైకోర్టులో సవాలు చేసిన సంగతి తెలిసిందే. చైర్మన్ నిర్ణయాన్ని తప్పుపడుతూ.. ఆయనపై అనర్హత వేటు చెల్లదని హైకోర్టు తీర్పునిచ్చింది. హైకోర్టు ఉత్తర్వులతో ఇసి నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. ఆయన ఎమ్మెల్సీగా కొనసాగవచ్చని హైకోర్టు తన ఉత్తర్వులో పేర్కొంది.

నేను ఎలాంటి వాంగ్మూలం ఇవ్వలేదు

హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన పట్నం

నేను పోలీసులకు ఎలాంటి వాగ్మూలం ఇవ్వలేదు. రిమాండ్ రిపోర్టులో పోలీసులు చెప్పినవన్నీ నిజం కాదు. నా స్టేట్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకొని విచారణ చేయాలి' అని కోర్టుకు పంపించిన అఫిడవిట్‌లో నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

హైదరాబాద్, నవంబర్14: తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ లగచర్ల ఘటనలో ఏ1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ప్రభుత్వాధికారులపై దాడి కేసులో చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న నరేందర్ రెడ్డిని గురువారం న్యాయవాదులు కలిశారు. వారి ద్వారా కోర్టుకు నరేందరెడ్డి అఫిడవిట్ పంపించారు. నేను పోలీసులకు ఎలాంటి వాగ్మూలం ఇవ్వలేదు. రిమాండ్ రిపోర్టులో పోలీసులు చెప్పినవన్నీ నిజం కాదు. నా స్టేట్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకొని విచారణ చేయాలి' అని కోర్టుకు పంపించిన అఫిడవిట్‌లో నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఉదయం కేబీఆర్ పార్క్ వద్ద మార్నింగ్ వాక్ చేస్తున్న -తరువాయి 2 వ పేజీలో...

“లగచర్ల ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏ1గా ఉన్న బీఆర్ఎస్ నేత సురేష్‌కు అసలు భూమి లేదని వికారాబాద్ కలెక్టర్ తేల్చారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ ఇచ్చిన నివేదికలో కీలక అంశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సురేష్, అతని సోదరుడు మహేష్‌కు ఎలాంటి భూమి లేదని నివేదిక పేర్కొన్నట్లు సమాచారం. అదుపులోకి తీసుకున్న 42 మంది నిందితుల్లో 19 మందికి భూమి లేదని కలెక్టర్ గుర్తించి, తెలియచేసినట్లు వార్తలు వస్తున్నాయి.”

దాడి కారుకుడు సురేశ్‌కు భూమే లేదు

- లగచర్ల ఘటనలో సంచలన విషయాలు
- ప్రభుత్వానికి కలెక్టర్ నివేదించినట్లు సమాచారం
- తాము దాడిలో పాల్గొనలేదంటున్న గ్రామస్థులు
- హైదరాబాద్ మీడియా ముందు గగ్గోలు

హైదరారాబాద్, నవంబర్14: లగచర్ల ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏ1గా ఉన్న బీఆర్ఎస్ నేత సురేష్‌కు అసలు భూమి లేదని వికారాబాద్ కలెక్టర్ తేల్చారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ ఇచ్చిన నివేదికలో కీలక అంశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సురేష్, అతని సోదరుడు మహేష్‌కు ఎలాంటి భూమి లేదని నివేదిక పేర్కొన్నట్లు సమాచారం. అదుపులోకి తీసుకున్న 42 మంది నిందితుల్లో 19 మందికి భూమి లేదని కలెక్టర్ గుర్తించి, తెలియచేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ దాడి ఘటనలో ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా 16మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇదిలావుంటే తెలంగాణలో వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటన సంచలనం సృష్టిస్తోంది. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర రెవెన్యూ సిబ్బందితో గ్రామస్తులు తిరగబడి దాడి చేయడం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటన వెనక రాజకీయ కుట్ర ఉందని అనుమానిస్తోన్న ప్రభుత్వం లగచర్ల ఘటనను సీరియస్గా తీసుకుని సమగ్ర దర్యాప్తుకు ఆదేశించింది. లగచర్ల ఘటనలో ఇప్పటికే బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరు కూడా ఈ ఘటనలో తెరపైకి వచ్చింది. ఈ పరిమాణాల నేపథ్యంలో లగచర్ల గ్రామంలో రాష్ట్రంలో ఒక్కసారిగా తీవ్ర చర్చనీయాంశంగా -తరువాయి 2 వ పేజీలో...

శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయం

వడ్డికాసులవాడు వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు రెండు కంపార్టుమెంట్లలో దర్శనానికి వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 66,441 మంది భక్తులు దర్శించుకోగా 20,639 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.12 కోట్లు ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు.

ప్రభుత్వంపై వ్యతిరేకత కొడంగల్ నుంచే ప్రారంభమైంది

2

- ఇలా ఎన్ని రోజులు అరెస్టు చేయిస్తాడో మేమూ చూస్తాం
- కాంగ్రెస్‌కు ఓటేసినందుకు భూములు గుంజుకుంటావా..?
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

2

మరోసారి విచారణకు రేవంత్‌రెడ్డి గైర్హాజరు

వచ్చే నెల 16కు వాయిదా

రైతుల ముసుగులో గులాబీ గుండాల అరాచకం

దాడులతో అరచాకం సృష్టిస్తే కఠినంగా అణచివేస్తాం

- లగచర్లలో దాడిని ఉపేక్షించేది లేదు
- రైతులకు నష్టం చేసే ఉద్దేశ్యం లేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరిక

హైదరారాబాద్,నవంబర్14: రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శలు చేశారు. కుట్రపూరితంగా అధికారులను రైతులకు దూరం చేసే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారని మండిపడ్డారు. గులాబీ గూండాల కుట్రలను -తరువాయి 2 వ పేజీలో...

5000 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. 'రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ భారత తొలి ప్రధానే కాదు.. దేశాన్ని ప్రపంచం ముందు గొప్పగా చూపించిన నేత అని,. నవీన భారత రూపశిల్పి నెహ్రూ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వర్సిటీలకు ఉపకులపతులను నియమించాం. విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ టీచర్లకు ఉన్న అర్హత ప్రైవేటు ఉపాధ్యాయులకు లేదు. అయినా పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించడానికి ఇష్టపడట్లేదు. ప్రభుత్వ బడుల ప్రతిష్ట పెంచే బాధ్యత టీచర్లదే. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో విద్యార్థులను కలిసి సమస్యలు

తెలుసుకోవాలి. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 7 వరకు విజయోత్సవాలు నిర్వహిస్తున్నాం. అనుకున్న విధంగా బాలల దినోత్సవం రోజున ఉత్సవాలు ప్రారంభించాం అన్నారు. అధికారులు జిల్లాల్లో రెండు రోజుల పాటు పాఠశాలలను పర్యవేక్షించాలి. విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలి. హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి అన్నం పెట్టాలి. దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకునేది లేదన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకు పంపుతాం. గత సీఎంను ఏనాడైనా మీరు చూశారా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను

ఏనాడైనా చూశారా? ఈ రోజు మీ రేవంత్ అన్న మీతో చేయి కలిపాడా.. లేదా? దేశానికి ఆదర్శంగా ఉంటామని.. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాబోమని విద్యార్థులు ప్రమాణం చేయాలని సీఎం కోరారు. ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాల్లో ఇటీవల జరుగుతోన్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విద్యార్థులు తినే ఆహారంలో కల్తీ జరుగుతోంది. విద్యార్థులు తినే భోజనంలో పురుగులు, బల్లులు వస్తున్నాయి.

ఇక నుండి హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టకపోతే జైలుకు పంపుతాం. విద్యార్థులకు గ్రీన్ ఛానెల్ ద్వారా కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలి. విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి ఆహారం పెట్టాలి. ముఖ్యమంత్రి, మంత్రులు తినే సన్న బియ్యమే గురుకులాల విద్యార్థులకు భోజనం పెడుతున్నాం. ఎక్కడైనా విద్యార్థులకు దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకోం' అని సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో 60 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని.. ఈ విద్యార్థులే రాష్ట్ర భవిష్యత్ అన్నారు. ఇందులోనే కాబోయే ఇంజనీర్లు, డాక్టర్లు, ముఖ్యమంత్రులు ఉన్నారన్నారు. ఈ వేదికగా మీ కళల్ని ప్రదర్శించే అవకాశం నాడు ఇచ్చారా..? కానీ మీ రేవంత్ అన్న మిమ్మల్ని కలుసుకున్నాడు.. మీతో ఉన్నాడని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫామ్ హౌస్‌లో పడుకున్న కేసీఆర్‌కు వినపడేలా విద్యార్థులు చప్పట్లు కొట్టాలని ఈ సందర్భంగా స్టూడెంట్స్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పండగ పేరుతో సారా బుడ్లతో దొరికిన వారికి శిక్ష తప్పదని పరోక్షంగా కేటీఆర్‌ను హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి విచారణకు రేవంత్‌రెడ్డి గైర్హాజరు

వచ్చే నెల 16కు వాయిదా

హైదరాబాద్, నవంబర్ 14: ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మరోసారి విచారణకు గైర్హాజరయ్యారు. దీంతో వచ్చే నెల 16ను కేసు విచారణ వాయిదా పడింది. గురువారం విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు తదుపరి విచారణను వాయిదా వేసింది. విచారణకు సండ్ర వెంకట వీరయ్య, ఉదయ్ సింహా, మత్తయ్య, సెబాస్టియన్ హాజరు కాగా, సీఎం రేవంత్ రెడ్డి, వేం కృష్ణ కీర్తన్ గైర్హాజరయ్యారు. కాగా, గత నెల 16న జడ్జి లీవ్‌లో ఉండటంతో కోర్టు కేసును నేటికి వాయిదా వేసిన విషయం తెలిసిందే. 2015 మే 31న ఓటుకు నోటు కేసులో అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి మరో ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్‌కు నోట్ల కట్టలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయినట్టు అభియోగాలున్నాయి. దీనిపై ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. రేవంత్‌రెడ్డితోపాటు సెబాస్టియన్, ఉదయ్‌సింహ, సండ్ర వెంకటవీరయ్యతోపాటు రూ.50 లక్షలు సమకూర్చారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వేం కృష్ణకీర్తన్ తదితరులపై కేసు నమోదు చేసింది. ఈ కేసు విచారణ కొనసాగుతుండగానే ఓటుకు నోటు కేసులో మనీ లాండరింగ్ జరిగినట్టు గుర్తించిన ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా నాంపల్లిలోని ఈడీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. అయితే, ఈడీ కోర్టు విచారణకు నిందితులు కొంతకాలంగా హాజరు కావడం లేదు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో మిగతా నిందితులు సైతం కోర్టుకు హాజరుకాకుండా, గైర్హాజరీ పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. దీనిని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. నిందితులు కోర్టుకు హాజరుకాకుండా దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నారంటూ మండిపడింది.

కాంగ్రెస్ పాలనపై మావోయిస్టుల లేఖ

హైదరాబాద్,నవంబర్ 14: కాంగ్రెస్ సంవత్సర పాలనపై మావోయిస్టుల లేఖ రాయడం సంచలంగా మారింది. రేవంత్ రెడ్డి బుల్డోజర్ పాలనపై మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ బహిరంగ లేఖను విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, కార్పొరేట్ల కోసం పనిచేస్తుందని మండిపడ్డారు. పౌరుల ప్రాథమిక హక్కులను హరించి వేస్తూ హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పేరుతో విధ్వంసానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు రైతుల భూములను కొల్లగొట్టేందుకు పథకం పన్నారని విమర్శించారు. కుట్ర పూరితంగా కార్పొరేట్లకు మేలు చేసేలా రేవంత్ పాలన ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరే విధానలపై ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

చట్టసభలకు పోటీచేసే వయసు తగ్గించాలి

చట్టసభలకు పోటీచేసే వయసు తగ్గించాలి.. విద్యార్థుల మాక్ అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరారాబాద్, నవంబర్14: ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితి తగ్గించాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఓటింగ్ వయసును 18 ఏళ్లకు తగ్గించిన క్రమంలో పోటీ చేసే వయసును కూడా తగ్గించే అవకాశాన్ని పరిశీలించాల్సి ఉందని అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఎన్‌సీఈఆర్‌టీలో విద్యార్థులు నిర్వహించిన అండర్-18 మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేయాలంటే 25 ఏళ్లు నిండాలనే నిబంధన ఉంది. ఓటు హక్కు పొందేందుకు వయోపరిమితి 21 సంవత్సరాల నుంచి 18ఏళ్లకు తగ్గించారు. కానీ, ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేయడానికి 25 ఏళ్ల వయసు ఉండాలనే నిబంధనను మాత్రం సవరించలేదు. ఈ నిబంధనను కూడా సవరించుకుని .. 21 ఏళ్లు నిండిన వారు శాసనసభకు పోటీ చేసే అవకాశం కల్పిస్తూ చట్ట సవరణ చేయాలి. తద్వారా యువత చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం ఉంటుంది. 21 ఏళ్లు నిండిన వారు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా పనిచేస్తున్నప్పుడు... 21 ఏళ్లు నిండిన వారు శాసనసభ్యులుగా కూడా రాణిస్తారని బలంగా నమ్ముతున్నా. మాక్ అసెంబ్లీ తీర్మానాల్లో ఈ అంశాన్ని కూడా చేర్చి రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పంపించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందులోభాగంగా మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు సమాజానికి చాలా అవసరం అని అన్నారు. అలాగే శాసన సభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, సమాధానాలు... ఇతర అంశాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. విపక్షాలు ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం వారి బాధ్యతని గుర్తు చేశారు.లీడర్ ఆఫ్ ది హౌస్, లీడర్ ఆఫ్ ది అపొజిషన్ ఇద్దరికీ సమాన అవకాశాలు ఉంటాయని, సభను సమర్ధవంతంగా నడిపే బాధ్యత స్పీకర్ పై ఉంటుందని అన్నారు. అలాగే విపక్షాలు ఆందోళన చేసినా ప్రభుత్వం సమన్వయంతో సభను నడిపించేలా చూడాలని కానీ దురదృష్టవశాత్తు ఈరోజుల్లో కొందరు సభను ఎలా వాయిదా వేయాలా అనే విధంగా చేస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. మాక్ అసెంబ్లీని స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన మీ అందరినీ అభినందిస్తున్నానని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, అగ్రికల్చర్ రెవల్యూషన్ తీసుకొచ్చారని, వారి వల్లే మనకు సమాజంలో ఇవాళ అవకాశాలు వచ్చాయని ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. దేశంలో నిర్బంధ విద్య అమలు చేసేందుకు సోనియా గాంధీ, మన్మోహన్ ఎంతో సింగ్ కృషి చేశారని 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కును అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీ గారిది అని ప్రశంసించారు. ఇక ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేసేందుకు 25 ఏళ్ల వయసు నిబంధన ఉందని, 21 ఏళ్లు పూర్తి చేసుకున్న వారికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తే యువత రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉంటుందని విద్యార్థులకి తెలిపారు. మాక్ అసెంబ్లీలో ఇలాంటి బిల్స్ ను పాస్ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో చిరుమర్తి విచారణ

అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని వెల్లడి.. ట్యాపింగ్‌తో తనకు సంబంధం లేదని వెల్లడి

హైదరారాబాద్,నవంబర్14: ఫోన్ ట్యాపింగ్ కేసులో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచారణ ముగిసింది. తిరుపతన్నతో మాట్లాడిన ఫోన్ కాల్స్‌పై హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీసులు మాజీ ఎమ్మెల్యేను విచారించారు. ప్రస్తుత నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులైన మదన్ రెడ్డి, రాజ్ కుమార్ ఫోన్ల ట్యాప్ చేయడంపై పలు పశ్నలు సంధించారు. ఈ ఇద్దరి ఫోన్‌లు ట్యాప్ చేసినట్టు వచ్చిన రిపోర్టును లింగయ్య ఎదుటపెట్టి ప్రశ్నల వర్షం కురిపించారు. మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా డబ్బు తరలింపుపైనా ప్రశ్నలు సంధించారు. విచారణ అనంతరం చిరుమర్తి లింగయ్య మీడియాతో మాట్లాడారు. పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పానని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తనకు తెలిసిన అధికారి కాబట్టి నేను గతంలో అడిషనల్ ఎస్పీ తిరుపతన్నతో మాట్లాడాను. మదన్ రెడ్డి, రాజ్ కుమార్ ఫోన్ నంబర్లు తిరుపతన్న అడిగారు. వారిద్దరి ఫోన్ నంబర్స్ నా అనుచరుల వద్ద తీసుకుని అతనికి ఇచ్చాను. నంబర్లు ఎందుకు ఆడిగావని నేను తిరుపతన్నను ప్రశ్నించా. కానీ మునుగోడు ఎన్నికల సమయంలో ప్రచారం ఎలా జరుగుతుందని తిరుపతన్న నన్ను అడిగారు. ప్రచారం బాగానే జరుగుతోందని నేను ఫోన్లో చెప్పా. ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరుల ఫోన్ ట్యాప్ చేశారనేది అవాస్తవం. మీడియాలో ఎక్స్‌పోజ్ అవ్వాలనే ఉద్దేశంతో కొంతమంది నాపై తప్పుడు కామెంట్స్ చేస్తున్నారు. ఈ కేసులో ఎప్పుడు విచారణకు పిలిచినా పోలీసులకు నేను సహకరిస్తా. ఈ కేసుతో నాకు ఎటువంటి సంబంధం లేదు. తిరుపతన్నతో మాట్లాడిన కాల్ లిస్ట్ ఆధారంగానే నన్ను ప్రశ్నించారు. పోలీసుల దగ్గర ఏదో ఆధారం ఉంది కాబట్టే నన్ను విచారించారని భావిస్తున్నా. నా స్టేట్మెంట్‌ను వీడియో రికార్డ్ చేశారు. ఎప్పుడు విచారణకు పిలిచినా సహకరిస్తాఅని చెప్పారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలైన బొల్లం మల్లయ్య, పైళ్ల శేఖర్ రెడ్డికి సైతం పోలీసులు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. చిరుమర్తి లింగయ్య విచారణ తర్వాత మల్లయ్య, శేఖర్ రెడ్డిలను విచారించే అవకాశం ఉంది.

నాంపల్లి కోర్టులో భుజంగరావు లొంగుబాటు

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ అదనపు ఎస్పీ భుజంగరావు గురువారం నాంపల్లి కోర్టులో లొంగిపోయారు. మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని కోరుతూ భుజంగరావు దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం న్యాయస్థానం కొట్టివేసింది. గురువారం సాయంత్రం 4 గంటల్లోపు కోర్టులో హాజరు కావాలని ఆదేశించింది. గతంలో అనారోగ్య కారణాలతో భుజంగరావు మధ్యంతర బెయిల్ పొందారు. గురువారం దీని గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో ఆయన నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు.

ప్రభుత్వంపై వ్యతిరేకత కొడంగల్ నుంచే..

- ఇలా ఎన్ని రోజులు అరెస్టు చేయిస్తాడో మేమూ చూస్తాం
- కాంగ్రెస్‌కు ఓటేసినందుకు భూములు గుంజుకుంటావా..?
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 14: ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు ఇప్పుడు అనుభవిస్తున్నారని, రైతుల నుంచి బలవంతంగా ఇప్పుడు రేవంత్‌రెడ్డి భూములు గుంజుకుంటున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. లగచర్ల కేసులో అరెస్టయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని హరీశ్‌రావు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ పగ ప్రతీకారంతో పట్నంను కుట్రపూరితంగా నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయించారని ఆరోపించారు. కొడంగల్ నుంచే ప్రజాపాలన మీద తిరుగుబాటు మొదలైందని.. ఈ అరెస్ట్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మీకు ఓటేస్తే మేలు జరుగుతుందనుకుంటే పాపానికి.. లగచర్ల గ్రామం భూములను

గుంజుకోవడమే నువ్వు చేసే మేలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. ఎక్కడ ఏం జరిగినా బీఆర్ఎస్‌పై పెడుతున్నారన్నారు. నిరుద్యోగులు, రైతులు, పోలీసులు స్వచ్ఛందంగా ధర్నా చేస్తే అది బీఆర్ఎస్ చేయించిందని రేవంత్ అంటున్నారని.. రేవంత్ సొంత నియోజకవర్గంలో తమ భూముల కోసం గిరిజనులు పోరాటం చేస్తే అది కూడా బీఆర్ఎస్ చేసిందనే అంటున్నారన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే పోరాడడం ప్రతిపక్షాలుగా మా బాధ్యత అన్నారు. మమ్మల్ని అక్రమంగా కేసులు పెట్టాలనుకుంటున్నావేమో .. మాపై కోపం ఉంటే మమ్మల్ని అరెస్ట్ చేయండి.. కానీ అమాయక గిరిజన రైతులపై కేసులెలా పెడతారని సీఎంని ప్రశ్నించారు. వెంటనే గిరిజన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా ..? ప్రజాస్వామ్యమెక్కడుంది అంటూ నిలదీశారు. మల్లన్నసాగర్‌లో రేవంత్ రెండురోజులు నిరసన చేస్తే మేం అడ్డుకున్నమా.. ? అని ప్రశ్నించారు. అర్ధరాత్రి మహిళల చాతీమీద కాళ్లు పెట్టి అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఈ ప్రజల తిరుగుబాటు ఆగదని.. రేవంత్‌ని గద్దె దించే దాకా నిద్రపోమన్నారు. మా ప్రభుత్వంలో 14వేల ఎకరాలు ఫార్మాసిటీ కోసం సేకరించామని.. అక్కడెందుకు ఫార్మాసిటీ కట్టరని ప్రశ్నించారు. ఇందిరమ్మ ముసుగులో దళితుల, గిరిజనుల భూములు గుంజుకుంటున్నారని.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన ఇప్పుడు కనిపిస్తోందన్నారు. రైతుల భూములు గుంజుకోవడమే ఇందిరమ్మ పాలన అని నిలదీశారు. రేవంత్ పాలన అదానీ, తమ్ముళ్లు, అల్లుళ్ల కోసమేనని.. బీఆర్ఎస్ పార్టీ దళిత, గిరిజనుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. కేటీఆర్‌పై సైతం కుట్రలు చేస్తున్నారని.. ఆ రోజు మల్లన్నసాగర్‌లో నీ మీద కేసులు పెట్టినమా అంటూ సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించామని.. నరేందర్ రెడ్డికి ఏ సంబంధం లేదన్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో ఏముందో తెలియదని.. మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడానికి ఒక్క నిముషం ముందు ఒత్తిడి చేసి నరేందర్‌రెడ్డితో సంతకం చేయించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి బడాబాబులపై ప్రేమ ఉందన్నారు. నరేందర్‌రెడ్డి ధైర్యంగా ఉన్నారని.. ఆయనకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. ధర్మమే గెలుస్తుందని.. న్యాయస్థానంలో తమకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయన నిర్దోషిగా బయటకు వస్తారన్నారు.

తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా

కాంగ్రెస్, బీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

జరపాలన్నది తమ డిమాండ్ అని అన్నారు. కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశామని, సీఎం రేవంత్ రెడ్డి విచారణ కోరారా.. అని ప్రశ్నించారు. గవర్నర్ నిర్ణయం తీసుకోవాలంటే లీగల్ ఒపీనియన్ అనేది ఉంటుందని చెప్పారు. అమృత్ టెండర్లపై జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ తామే కోర్టుకు వెళ్లామని గుర్తు చేశారు. ప్రజలతో తప్ప ఏ పార్టీతో బీజేపీ ములాఖత్ కాలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని సీరియస్ అయ్యారు.

వైఫల్యాలను, అసమర్థత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని, కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు తమకు అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్‌కు మాట్లాడే అర్హత లేదన్నారు. కలెక్టర్ మీద దాడి తప్పు అని.. కానీ గ్రామస్తులపై అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో జరిగిన ఘటన అని, ఆయన తన ప్రజలతో మాట్లాడాలని కిషన్ రెడ్డి సూచించారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో బీజేపీ అధికారంలోకి రాబోతుందని, ఒక్క అవినీతి, కుంభకోణం ఆరోపణ లేకుండా బీజేపీ, శివసేన ప్రభుత్వ పాలన సాగిందని కిషన్ రెడ్డి అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో బొగ్గు శాఖ, గనుల శాఖ విడివిడిగా పెవిలియన్లు ఏర్పాటు చేశామన్నారు. కోల్ ఇండియా ప్రపంచంలోనే 3వ అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారని, ఇది ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. బొగ్గు వెలికితీత ముగిసిన తర్వాత ఆ గనులను పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడేలా ఎలా తీర్చిదిద్దాలి అన్న విషయంపై పనిచేస్తున్నామని చెప్పారు. బొగ్గు పరిశ్రమలో ప్రమాదాలు లేకుండా కార్మికుల క్షేమమే ప్రధాన ఎజెండాగా కార్యక్రమాలు రూపొందించామన్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు కోల్ ఇండియా ఫౌండేషన్ డే ఉత్సవాలు నిర్వహిస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ అవసరాలకు 95 శాతం రాగి దిగుమతులు చేసుకుంటున్నామని, నిత్యజీవితంలో కాపర్ వినియోగం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాపర్ సహా అనేక ఖనిజాలు, ధాతువులు, క్రిటికల్ మినరల్స్ విషయంలో ఆత్మనిర్భర్, స్వయం సమృద్ధి సాధించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. క్రిటికల్ మినరల్స్‌లో లిథియం ఒకటని.. దాన్ని వెలికితీయడం కష్టతరమైన పక్రియ అని పేర్కొన్నారు. ఈ క్రమంలో కాబిల్ సంస్థను ఏర్పాటు చేశామని, ఇది వివిధ దేశాలు సందర్శించి లిథియం నిక్షేపాల వెలికితీత గురించి తెలుసుకుంటుందన్నారు. సముద్రగర్భంలో ఉన్న ఖనిజాల వెలికితీత గురించి వేలం పక్రియ నిర్వహిస్తామని, లిథియం విషయంలో ఆస్ట్రేలియా, అమెరికా, అరబ్ దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని కిషన్ రెడ్డి తెలిపారు.

నేను ఎలాంటి వాంఙ్మూలం ఇవ్వలేదు

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో తనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బలవంతంగా కారులో ఎక్కించి వికారాబాద్ డీటీసీకి తీసుకెళ్లారు. ఆ సమయంలో పోలీసులు నా స్టేట్‌మెంట్ తీసుకోలేదు. కోర్టులో హాజరుపరిచే 10 నిమిషాల ముందు కొన్ని పేపర్లపై నా సంతకాలు తీసుకున్నారు. నన్ను అక్రమంగా ఈ కేసులో ఇరికించారు. అరెస్టుకి ముందు నాకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. కేటీఆర్ సహా ఇతర ముఖ్యనేతల అదేశాలతో దాడులు చేయించినట్లు పోలీసులు కట్టుకథ చెప్పారు. మరో వైపు నరేందర్‌రెడ్డిని 7 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు వికారాబాద్ జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం విచారణ జరగనుంది.

దాడి కారుకుడు సురేశ్‌కు భూమే లేదు

(మొదటి పేజీ తరువాయి)

మారింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామస్తులు మీడియా ముందుకు వచ్చారు. లగచర్ల గ్రామ ప్రజలు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. 'మా గ్రామానికి ఫార్మా కంపెనీ వస్తుందని ప్రచారం చేశారు. ఫార్మా కంపెనీ పెడితే మా భూములు కోల్పోతాం. మా భూములు లాక్కోవాలని చూస్తున్నారు. మాకు ఫార్మా కంపెనీ వద్దు. ఫార్మా కంపెనీ వలన మాకు రోగాలు వస్తాయని అన్నారు. అసలు కలెక్టర్ మా ఊరికి వస్తున్నాడని మాకు తెలియదు. మేము ఎవరిపై దాడులు చెయ్యలేదు. మాపై, మా కుటుంబాలపై దాడులు చేశారు. పోలీసులు మా కుటుంబ సభ్యులను అరెస్ట్ చేశారు. వాళ్లను వెంటనే విడుదల చెయ్యాలి. మాకు ఏం జరిగిన ఫార్మా కంపెనీ ఏర్పాటుకు భూములు ఇచ్చేది లేదని అన్నారు. లగచర్ల ఘటన రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోన్న వేళ ఏకంగా.. ఆ గ్రామ ప్రజలకు మీడియా ముందుకు రావడం చర్చనీయాంశంగా మారింది.

రైతుల ముసుగులో గులాబీ గుండాల అరాచకం

(మొదటి పేజీ తరువాయి)

రైతాంగం అర్థం చేసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజలను కాపాడుకున్నట్లే, అధికారులను కాపాడుకోలేకపోతే పని చేయడానికి ఏ అధికారి ముందుకు వస్తారని ప్రశ్నించారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా తో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఇదే పద్ధతి పాటించారా అని నిలదీశారు. రైతులను నష్టపెట్టాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని మంత్రి పొంగులేటి అన్నారు. వారి సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని తెలిపారు. రైతుల ముసుగులో అధికారులను చంపే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. లగచర్ల సంఘటను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని అన్నారు. ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లుగానే ..రేపు రాజకీయ నాయకులు, ప్రజలపై దాడి జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. వికారాబాద్ జిల్లాకు ఫస్ట్ మేజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. అధికారుల మీద దాడి జరగడం మనమీద మనం దాడి చేసుకునట్లేనని అన్నారు. ఏం తప్పుచేశారని ఆనాడు ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌లో రైతులను దేశద్రోహులుగా చిత్రీకరించారని ఆరోపించారు. పిల్లా, పాపా, ముసలి అనే తేడా లేకుండా రాత్రికి రాత్రి వారిని అరెస్ట్ చేసి సంకెళ్లు వేసిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో దళితులకు బేడీలు వేసిన సంగతి మరిచిపోయారా అని నిలదీశారు. లగచర్లలో ఆ పరిస్థితి లేదు కదా అని మంత్ర పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు.

హైకోర్టును తప్పుదోవ పట్టిస్తున్న సీఎం రేవంత్

ఫార్మా భూమి అని చెప్పి ..ఫోర్త్ సిటీ కోసం యత్నం

లగచర్ల ఘటనతో రైతుల ఆగ్రహం బయటపడింది

మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్, నవంబర్14:తెలంగాణ హైకోర్టును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో భూముల ధరలు తగ్గాయని చెప్పారు. కాంగ్రెస్ మిగతా నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. లగచర్లలో ఉంది ఫార్మా భూమి అని హైకోర్టు కోర్ట్‌కు సీఎం రేవంత్ అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. బయటకు వచ్చి ఫోర్త్ సిటీ అంటున్నారని కేటీఆర్ విమర్శించారు.తెలంగాణ భవన్‌లో గురువారంమీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ భవన్‌కు లగచర్ల భూసేకరణ గిరిజన కుటుంబాలు చేరుకున్నాయి. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉంటానని కేటీఆర్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి సీట్ కోసం మంత్రులు ఎదురుచూస్తున్నారని కేటీఆర్ విమర్శలు చేశారు.

నల్గొండ ,ఖమ్మం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , మల్లు భట్టి విక్రమార్క సీఎం చైర్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ముందుగా తన సీట్ పోకుండా రేవంత్ రెడ్డి చూసుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో భూముల ధరలు పెరిగాయని అన్నారు. ఏమైనా అభివృద్ధి చేస్తారేమోనని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. 'లగుచర్ల ఇష్యూతో సర్కారు బంగపడింది. లగచర్లలో అరెస్టు అయిన వారిని పోలీసులు తీవ్రంగా కొట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలను వదిలి పెట్టి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేశారు . పోలీసులు ఘోరంగా ప్రవర్తిస్తున్నారు. మా నాయకుడు సురేష్ తప్పేం చేశారు. నరేందర్ రెడ్డినీ ఎందుకు అరెస్టు చేశారు. నాలుగేళ్లలో మేమే అధికారంలోకి వస్తాం. ఆంధ్రలో ఏం జరిగిందో తెలంగాణలో అదే జరుగుతది. బీఆర్ఎస్ నేతలపై బోగస్ కేసులు పెడుతున్నారు. అధికారులకు అంత స్వామి భక్తి పనికి రాదు. రేవంత్ పిచ్చోడు.. అసలు వదలం. బాధితులను ఢిల్లీకి తీసుకెళ్తాం. నేషనల్ హెచ్ఆర్‌సీలో ఫిర్యాదు చేస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు.

లగచర్ల ఘటనలో అరెస్టు అయిన వారికి పరామర్శ

వికారాబాద్, నవంబర్ 14: లగచర్ల ఘటనలో అరెస్ట్ అయి పరిగి సబ్ జైల్లో ఉన్న రైతులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ గురువారం పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. మరోవైపు లగచర్ల కేసులో అరెస్టయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ పగ ప్రతీకారంతో పట్నంను కుట్రపూరితంగా నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయించారని ఆరోపించారు. కొడంగల్ నుంచే ప్రజాపాలన మీద తిరుగుబాటు మొదలైందని.. ఈ అరెస్ట్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మీకు ఓటేస్తే మేలు జరుగుతుం దనుకుంటే పాపానికి.. లగచర్ల గ్రామం భూములను గుంజుకోవడమే నువ్వు చేసే మేలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. కేటీఆర్‌పై సైతం కుట్రలు చేస్తున్నారని.. ఆ రోజు మల్లన్నసాగర్‌లో నీ మీద కేసులు పెట్టినమా అంటూ సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించామని.. నరేందర్ రెడ్డికి ఏ సంబంధం లేదన్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో ఏముందో తెలియదని.. మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడానికి ఒక్క నిముషం ముందు ఒత్తిడి చేసి నరేందర్‌రెడ్డితో సంతకం చేయించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి బడాబాబులపై ప్రేమ ఉందన్నారు. నరేందర్‌రెడ్డి ధైర్యంగా ఉన్నారని.. ఆయనకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. ధర్మమే గెలుస్తుందని.. న్యాయస్థానంలో తమకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయన నిర్దోషిగా బయటకు వస్తారన్నారు.

ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా అరెస్ట్

హైదరాబాద్,నవంబర్14: ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠాను నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మహంకాళి పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి వందల సంఖ్యలో ఫేక్ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులంతా హైదరాబాద్ నగరానికి చెందిన వారిగా గుర్తించామని టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. ముఠా సభ్యులు ఫేక్ సర్టిఫికెట్లతో పాస్‌పోర్ట్‌లు సృష్టించి పలువురిని విదేశాలకు పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే వీరి వద్ద కొందరు యువతీ, యువకులు పాస్‌పోర్టులు తీసుకున్నారని తెలిపారు. నిందితుల నుంచి వందలాది ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. గెజిటెడ్ ఆఫీసర్ల పేర్లతో నకిలీ స్టాంప్‌లు సృష్టించారని వాటినీ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులను ఎలగం రాజ్ కుమార్, మహబూబ్, రాచమల్ల విజయలక్ష్మి, కూరపాటి పల్లవి, బండి శంకర్, గిరిరాజ్ అనిల్ కుమార్‌గా గుర్తించామని టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. పట్టుకున్న ఆరుగురు నిందితుల నుంచి ఫేక్ డాక్యుమెంట్లు తయారు చేసే మిషన్లు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. అలాగే ఆరుగురినీ అరెస్టు చేశామని నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు.

లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన లింగంపేట ఎస్ఐ

కామారెడ్డి, నవంబర్ 14: కామారెడ్డి జిల్లా లింగంపేట ఎస్ఐ అరుణ్, రైటర్ రామస్వామి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడ్డారు. ఒక కేసు విషయంలో ఎస్ఐ డబ్బులు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిసింది. వారి సూచనలు మేరకు డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, నాలుగు రోజుల క్రితమే నిజామాబాద్ జిల్లా వర్ని ఎస్ఐ ఏసీబీకి చిక్కగా..వారం తిరగకముందే మరో ఎస్ఐ ఏసీబీకి పట్టుబడటం జిల్లాలో చర్చనీయాంశమైంది. మరోవైపు జిల్లాలో ఏసీబీ వరుస దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

సంగారెడ్డి, నవంబర్ 14: ఇంటిగ్రేటెడ్ బాలికల వసతిగృహం భవనం పై నుంకి దూకి ఓవిద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా నారాయఖేడ్‌లోని ఇంటిగ్రేటెడ్ బాలికల వసతిగృహంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మాధవి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన హాస్టల్ సిబ్బంది గాయపడిన మాధవిని చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ఏరియా దవాఖానకు తరలించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. ఆత్మహత్యాయత్నానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రుషికొండపై వాడివేడిగా చర్చ

ఆర్టీఐ చట్టం కింద దరఖాస్తు చేస్తేనే సమాధానం వచ్చింది

అమరావతి, నవంబర్ 14: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మూడో రోజు గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతోంది. ఈ సందర్భంగా విశాఖలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌పై అసెంబ్లీలో వాడి వేడిగా చర్చ జరిగింది. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ.. రుషికొండపై నిర్మాణాలకు రూ. 409 కోట్లు కేటాయించారని, ఈ నిర్మాణాలు జగన్ విధ్వంసానికి పరాకాష్ట అని అన్నారు. అక్కడకు ఎవరిని వెళ్లనీవ్వకుండా అడ్డుకున్నారని, మేము ఆర్టీఐ చట్టం కింద దరఖాస్తు చేస్తే అతి కష్టం మీద నెల తరువాత సమాధానం వచ్చిందన్నారు. రుషికొండ రిసార్ట్సును జగన్ కావాలనే డిస్ట్రక్షన్ ప్రారంభించారని, రిసార్ట్‌లను కూల్చేసి ఏమి కడుతున్నారో కూడా ఎవరికీ చెప్పలేదని విష్ణుకుమార్ రాజు ఆరోపించారు. ఒక నియంత పాలనలో అధికారులు వ్యవహరించిన తీరుపై కూడా అభ్యంతరాలు ఉన్నాయన్నారు. 1 లక్ష 40 వేల చదరపు అడుగులు నిర్మాణాలు చేసారని, దీనికి మాత్రం 451 కోట్లు రూపాయలు నిధులు శాంక్షన్ చేసారన్నారు. చదరపు అడుగు నిర్మాణానికి 28 వేల 096 రూపాయలు ఖర్చు అయిందని, ఇంత ఖర్చు పెట్టీ పేదలకు, పెద్దలకు పోరాటం అని పేర్కొంటూ జగన్ బిల్డ్ అప్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. రూ. 409 కోట్ల వ్యయం చేస్తే 22 వేల 743 మందికి పేదలకు ఇల్లు కట్టవచ్చునని అన్నారు. నిర్మాణాలకు ఖర్చు చదరపు అడుగు 24 వేల రూపాయలకు నిర్మించారని, ఫర్నిచర్ ఖరీదు రూ. 22 కోట్లు వ్యయం చేశారన్నారు. ముందు టూరిజం రిసార్ట్ అని చెప్పి ఆ తరువాత జీవో ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రికి క్యాంప్ ఆఫీస్‌ను వెతికేందుకు ఒక కమిటీ వేసి రుషికొండ ప్యాలెస్‌ను సిఎంకు కేటాయించాలని కమిటీ సిఫార్సు చేసిందని, బాత్ రూంలో కమ్ ఔట్ ఖరీదు రూ. 16 లక్షలు అంట అని విష్ణుకుమార్ రాజు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన కమ్ ఔట్‌కు రూ.11 లక్షలు ఖర్చు అయిందని, ఈ కమ్ ఔట్‌లో స్పెషాలిటీ ఏమిటి అని అడిగితే ఆటో వాషింగ్ అని చెప్పారని, నాప్‌కిన్ వాడాల్సిన అవసరం లేదు అని చెప్పారని విష్ణుకుమార్ రాజు అన్నారు. స్నానం చేసేటప్పుడు 3 వే మిక్సింగ్ షవర్ ఖరీదు 4 లక్షల 3 వేల రూపాయలని, మెయిన్ డోర్ ఖరీదు రూ. 24 లక్షలు, డోర్‌కు ఉండే గ్రిల్ రూ. 12 లక్షలు, మార్బుల్ ఫ్లోరింగ్ చదరపు మీటరు రూ.37 వేల 706. కళింగ బ్లాక్‌లో మెయిన్ డోర్, గ్రిల్ కలిపి రూ.57 లక్షలు, వియత్నాం మార్బుల్ ఫ్లోరింగ్ చదరపు మీటరుకు తెల్ల మార్బుల్ రూ.79 వేలు ఖర్చు చేశారని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. ఈ క్రమంలో రేపు (శుక్రవారం) జీరో అవర్‌ను రద్దు చేసి దీనిపై చర్చ పెడదామని స్పీకర్ అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు మాట్లాడుతూ... ఈ రోజు తాను కూడా మాట్లాడుతానని... తనకు రేపు అవకాశం ఉండదని ఆయన అన్నారు. రేపు మళ్ళీ జీరో అవర్ ఉండదు కదా అన్న రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యలకు స్పీకర్ అంగీకరించారు. మళ్లీ విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ ఏమి చేయనిదానికి చంద్రబాబును 53 రోజులు జైలులో పెట్టారని, తెలుగు వాళ్ళు ప్రపంచ వ్యాప్తంగా బాధపడ్డారని అన్నారు. మరి ఇంత దుర్వినియోగం చేసిన జగన్ జీవిత కాలం జైలులో ఉంచాలి కదా అని విష్ణు కుమార్ రాజు అన్నారు. అధికార దుర్వినియోగంపై ప్రజలు తగిన బుద్ధి చెప్పారని దీనిపై వెంటనే చర్చ చేపట్టి జగన్‌ను జైల్లో పెట్టాలని విష్ణు కుమార్ రాజు అన్నారు.

సుప్రీంకోర్టుకు కూడా అబద్ధం చెప్పారు : రఘురామ కృష్ణం రాజు

రుషికొండపై తాను హైకోర్టుకు వెళ్లానని.. తనపై సుప్రీం కోర్టుకు కూడా అబద్ధం చెప్పారని రఘురామ కృష్ణం రాజు అన్నారు. సిఎం నివాసం కోసం అని చెబితే అది అబద్ధం అని కోర్టుకు చెప్పారన్నారు. అప్పటి వరకు టూరిజం ప్రాజెక్టు అని చెప్పి ఆ తరువాత సిఎంకు నివాసం అని చెప్పారన్నారు. అధికారుల కమిటీ వెళ్తుంటే వాళ్లకు రుషికొండ నివాసం కనిపించిందట..వెంటనే వాళ్ళు రుషికొండ సిఎం నివాసానికి పనికొస్తుందని చెప్పారన్నారు. రూ. 400 కోట్లు పెట్టీ జగన్ రాజకీయ సమాధి కట్టుకున్నారని, మనం నెగెటివ్‌లో కూడా పాజిటివ్ వెతుక్కోవాలన్నారు. ఈ ప్యాలెస్ కట్టడం వలనే జగన్ పతనం ప్రారంభమైందన్నారు. ఈ కట్టడాన్ని మంచి భవనంగా తీర్చి దిద్దాలన్నారు. అందరి మనోభావాలను తెలుసుకున్న తరువాత దీనిపై సోమవారం ప్రత్యేక చర్చ చేపట్టాలని నిర్ణయం తీసుకుందామని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. దీంతో రుషికొండపై చర్చ ముగిసింది.

లైఫ్ సైన్సెస్ కేంద్రంగా హైదరాబాద్

ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరారాబాద్, నవంబర్14:తెలంగాణ రాజధాని హైదరాబాద్ లైఫ్ సైన్స్‌కి హబ్‌గా మారిపోయిందని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ సెక్టార్‌లో గత 10 నెలల్లో 140 ప్రాజెక్ట్స్ వచ్చాయని.. రూ.36000 కోట్ల ఇన్వెస్ట్మెంట్స్ తీసుకొచ్చామని తెలిపారు. దీనివల్ల 51,000ల మందికి ప్రత్యక్ష ఉపాధి, 1.5 లక్షల మందికి పరోక్షణగా ఉపాధి లభించనుందన్నారు. ప్రభుత్వం మారినా పథకాలను కొనసాగిస్తూ.. మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. జీనోమి వ్యాలీ థర్డ్ ఫేజ్‌లో భాగంగా రాష్ట్రానికి భారీ కంపెనీలు వస్తున్నాయని.. యూరోపియన్‌కి చెందిన క్రికా సంస్థ రూ.2000 కోట్లతో తమ ప్లాంట్‌ని ఏర్పాటుచేయబోతుందని తెలిపారు. దీని ద్వారా 2800 మందికి ఉద్యోగాలు రాబోతున్నాయని పేర్కొన్నారు. జీనోమి వ్యాలీలో ఏడాదికి 5 కోట్ల డెంగ్యూ వాక్సిన్‌లు ప్రొడ్యూస్ చేయబోతున్నారని వెల్లడించారు. వరల్డ్ లీడింగ్ బొయిటెక్నాలజీ కంపెనీ ఒపణిని కూడా తమ సెంటర్‌ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతుందని.. తద్వారా 3000 వేల మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయని తెలిపారు.

మొరం కోసం వెళ్లి.. తిరిగిరాని లోకాలకు..

గుంతలోపడి మహిళ మృతి

ఆదిలాబాద్, నవంబర్ 14: మొరం కోసం తీసిన గుంత ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. మరో ముగ్గురి ప్రాణాల మీదకు తెచ్చింది. ఈ విషాదకర సంఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..బంగారిగూడకు చెందిన పలువురు మహిళలు గురువారం ఆటోలో పత్తి ఏరడానికి బయలుదేరారు. కాగా, ప్రమాదవశాత్తు డంపింగ్ యార్డ్ వద్ద మొరం కోసం తవ్విన గుంతలో ఆటో పడిపోవడంతో సవిత అనే మహిళ మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సవిత మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రెండు లారీలు ఢీ..క్యాబిన్‌లో డ్రైవర్లు

అతికష్టం మీద బయటకు తీసిన పోలీసులు

భూపాలపల్లి, నవంబర్ 14: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కురవి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలోని శివారు తాట్యా తండా సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు డ్రైవర్ల క్యాబిన్‌లో ఇరుక్కుపోయి మూడు గంటలపాటు నరకయాతన అనుభవించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. వారిని అతికష్టం మీద బయటకు తీశారు. చికిత్స నిమిత్తం ఇద్దరిని దవాఖానకు తరలించారు. భూపాలపల్లి జిల్లా గోపాల్‌పూర్‌కు చెందిన ఇంచర్ల రాజు.. బొగ్గు లోడుతో పాల్వంచకు వెళుతున్నాడు. అదే సమయంలో భూపాలపల్లి జిల్లా చిట్యాలకు చెందిన ఎండీ హైదర్ పాల్వంచలో బొగ్గు లోడును దింపి బూడిదతో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో వీరిద్దరూ కురవి మండలం తాట్యాతండా వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో లారీల ముందు భాగమైన క్యాబిన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇద్దరు డ్రైవర్లు అందులో ఇరుక్కుపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. తీవ్ర గాయాలతో బాధపడుతున్న వారిని బయటకు తీసేందుకు మూడు గంటలపాటు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. వారిని లారీల్లోనుంచి బయటకు తీసుకురావడానికి యత్నించినప్పటీ వీలుకాకపోవడంతో జేసీబీల సహాయం తీసుకున్నారు. అయినా కష్టంగా మారడంతో వారిని అందులోనే ఉంచి ప్రథమచికిత్స అందించారు. 108 అంబులెన్స్ సిబ్బందితో సెలైన్ ఎక్కించారు. అనంతరం గ్యాస్ కట్టర్లను తెప్పించి క్యాబిన్లను కట్ చేసి వారిని బయటకు తీశారు. అనంతరం క్షతగాత్రులను మహబూబాబాద్? ప్రభుత్వ దవాఖానకు తరలించి వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి ఎంజీఎం హాస్పిటల్‌కు, అటునుంచి ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నడిరోడ్డుపై తల్లీ కొడుకుల దారుణ హత్య

పాతకక్షలతోనే హత్య చేసినట్లు ఆరోపణలు

సంగారెడ్డి,నవంబర్14: జిల్లాలో గురువారం దారుణం జరిగింది. ఓ వ్యక్తి నడిరోడ్డుపైనే తల్లీకొడుకులను కత్తితో పొడిచి కిరాతకంగా హత్య చేశాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడిదల మండలం బొంతపల్లిలోని వీరభద్రకాలనీలో ఈ ఘటన జరిగింది. బిహార్ కు చెందిన నాగరాజు అనే వ్యక్తి తల్లీకొడుకలను కత్తితో పొడిచి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతులు యూపీకి చెందిన సరోజాదేవి (50), అనిల్ (30)గా గుర్తించారు. కాగా, పాత గొడవలే హత్యకు కారణమని స్థానికులు చెబుతున్నారు.

తన రెండేళ్ల కొడుకు చావుకు వీరు కారణమని అందుకే వారిని చంపినట్లు నిందితుడు నాగరాజు చెబుతున్నట్లు తెలుస్తోంది. తన భార్యపై కూడా మృతులిద్దరూ దాడి చేసేందుకు ఇంట్లోకి వచ్చినట్లు ఆరోపించాడు. కొడుకు చనిపోయిన రెండేళ్ల తర్వాత కక్ష పెంచుకుని గురువారం కత్తితో దాడి చేయడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇదే కారణమా.?, వేరే ఏమైనా కారణాలు ఉన్నాయా.? అని విచారిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నడిరోడ్డుపై డబుల్ మర్డర్ జరగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

అక్రమ సంబంధంపై ఆగ్రహం

భర్తను అడ్డు తొలగించుకునేందుకు హత్య

నాగర్‌కర్నూల్,నవంబర్14: నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని మహాత్మగాంధీ కాలనీ తండాలో పొలం వద్ద రాజునాయక్ అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులకు విచారణలో విస్తుపోయే విషయాలు తెలిశాయి. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని అతని భార్య ప్రియునితో కలిసి భర్తను చంపించినట్లు తేలింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాత్మాగాంధీ కాలనీ తండాకు చెందిన రాజునాయక్ అదే తండాకు చెందిన హిమబిందును తొమ్మిదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఓ బాబు, పాప సంతానం. ఇలా సాగుతున్న క్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం క్లెంచెరువు తండాకు చెందిన చంటి..

మహాత్మాగాంధీ కాలనీ తండాలో తన మేనమామ ఇంటికి వచ్చేవాడు. ఈ క్రమంలోనే హిమబిందుతో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసింది. ఏడాదిగా వీరి తతంగం నడుస్తుండగా.. ఈ విషయం భర్త రాజునాయక్‌కు తెలిసి ఇద్దరినీ తీవ్రంగా మందలించాడు. దీంతో తన భర్తను అడ్డు తొలగించుకోవాలని హిమబింధు భావించింది. ఈ నెల 7న రాజునాయక్ వేరుశనగ తోటలో ఉండగా.. ప్రియుడి చంటి, అతని స్నేహితుడు రాకేశ్, హిమబిందు కలిసి అతనిపై సుత్తితో దాడి చేసి చంపేశారు. మృతదేహాన్ని కొద్దిదూరంలో పడేశారు. తండ్రి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

కార్తీక పౌర్ణమి ప్రత్యేకం

కార్తీక పౌర్ణమి రోజే దేవ దీపావళి

వారణాసిలో గంగా హారతికి ప్రత్యేకం హిందూ మత విశ్వాసాల ప్రకారం సకల దేవతలు కార్తీక పూర్ణిమ రోజున దీపావళిని జరుపుకుంటారు, అందుకే ఈ రోజుని దేవ దీపావళి అంటారు. ఈ రోజున త్రిపురాసురుడు అనే రాక్షసుడిని శివుడు సంహరించిన సందర్భంగా దేవతలు స్వర్గంలో దీపాలు వెలిగించి జరుపుకున్నారని.. ఇప్పటికీ దేవతలు దీపాలను వెలిగిస్తారని.. భూమికి వస్తారని చెబుతారు. త్రిపురాసురుడిని సంహరించిన తర్వాత దేవతలందరూ స్వర్గంలో దీపావళి జరుపుకున్నారని నమ్ముతారు. అప్పటి నుంచి దేవ దీపావళి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది పండగలు పర్వదినాల జరుపుకునే విషయంలో గందరగోళం నెలకొంది. దీపావళి వలెనే దేవ దీపావళి పండగ కూడా హిందువులకు చాలా పవిత్రమైనదిగా పరిగణించ బడుతుంది. దేవ దీపావళి రోజున గంగా హారతి నిర్వహిస్తారు. ఈ పండుగను ప్రతి సంవత్సరం కార్తీక మాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఈ పండుగ దీపావళి వెళ్ళిన 15వ రోజు వస్తుంది. పురాణాల ప్రకారం ఈ రోజున శివుడు త్రిపురాసురుడు అనే రాక్షసుడిని సంహరించాడు. ఈ రోజున పూజలు చేయడం, వేద మంత్రాలను పఠించడం వల్ల రెట్టింపు ఫలితాలు లభిస్తాయని చెబుతారు. ఈ పండుగ శివుని కుమారుడైన కార్తికేయుని జన్మదినానికి చిహ్నంగా కూడా పరిగణించబడుతుంది. ఈ రోజున దేవతలు స్వర్గం నుంచి భూమికి వచ్చి తమ భక్తుల కష్టాలన్నింటినీ తొలగిస్తారని నమ్ముతారు. భారతదేశంలో దేవ దీపావళిని ప్రధానంగా వారణాసిలోని గంగా నది ఒడ్డున అత్యంత వైభవంగా జరుపుతారు. దేవ దీపావళి రోజున ఆచారాల ప్రకారం మహాదేవుని పూజించిన వ్యక్తి కోరుకున్న ఫలితాలను పొందుతారని చెబుతారు. అంతే కాకుండా మనసులో భయం కూడా మాయమవుతుంది. ఈ రోజు కార్తీక మాసం పౌర్ణమి తిథి కనుక ఈ రోజున చేసే స్నానం, దాన ధర్మాలు వలన పూర్వీకుల అనుగ్రహం కూడా లభిస్తుంది. కార్తీక పౌర్ణమి రోజున దేవ దీపావళి వేడుకలను ప్రదోష కాల సమయంలో సాయంత్రం 5:10 నుంచి 7:47 వరకు జరుపుకుంటారు. ఈ శుభ సమయంలో కాశీలోని గంగా ఘాట్ వద్ద దీపాలు వెలిగిస్తారు.

కార్తీక పౌర్ణమి శివకేశవులిద్దరికీ ప్రత్యేకం

కార్తీక పౌర్ణమి వేళ శైవ, వైష్ణవ క్షేత్రాలు పంచాక్షరి, అష్టాక్షరి మంత్రాల తో మారుమోగిపోతుంటాయి. ఆలయ ప్రాంగణంలో ఆకాశంలో నక్షత్రాల్లో దీపాలు మిణుకుమిణుకు మంటాయి. వేకువజామునే పుణ్యస్నానాలు ఆచరించి భక్తులంతా ఆలయాల దగ్గర బారులుతీరుతారు. 365 వత్తులు వెలిగిస్తారు. దీపాన్ని ప్రాణానికి ప్రతీకగా చెబుతారు. జీవాత్మకే కాదు పరమాత్మకి కూడా ప్రతిరూపం దీపం. అందుకే ఏ శుభకార్యం తలపెట్టినా ముందుగా దీపం వెలిగిస్తారు. దేవుడిని పూజించేందుకు ముందు ఆ భగవంతుడికి ప్రతిరూపమైన దీపాన్ని ఆరాధిస్తారు.

షోడశోపచారాల్లో ఇది మొదటిది. అన్ని ఉపచారాలు చేయలేక పోయినా కనీసం దీపం, ధూపం, నైవేద్యం తప్పనిసరిగా అనుసరిస్తారు. మట్టి ప్రమిదలో దీపారాధన చేసినా మంచిదే. మూడు వత్తులను నూనెలో తడిపి అగ్నితో వెలిగించిన ఈ దీపం మూడు లోకాల చీకట్లను పోగొట్టుగాక. నరకం నుంచి రక్షించే ఈ దీపానికి , భగవంతుడికి ప్రతిరూపం అయిన ఈ జ్యోతికి భక్తితో నమస్కరిస్తున్నా అని అర్థం. మూడు వత్తులు ఎందుకంటే అవి మూడు లోకాలకి, సత్త్వ, రజ, తమో గుణాలకి ..మూడు కాలాలకి సంకేతం. ఎన్నో విశిష్టతలకు నెలవైన ఈ దీపానికి కార్తీకమాసంలో మరింత ప్రాధాన్యత ఉంది. నిత్యం దీపం వెలిగించేటప్పుడు మూడు అడ్డ వత్తులు లేదా బొడ్డు వత్తులు చేసి వెలిగిస్తారు. పూజలు, నోముల సమయంలో అయిదు పోగులు, 9 పోగులు, కమల వత్తులు ఇలా వివిధ రకాల దీపాలు వినియోగిస్తారు. ఇంత విశిష్టత ఉన్న దీపాన్ని నిత్యం వెలిగించలేకపోయిన వారు కార్తీక పౌర్ణమి రోజు 365 వత్తులు వెలిగిస్తే ఏడాదంతా దీపం పెట్టిన ఫలితం లభిస్తుందని కార్తీకపురాణంలో ఉంది.

తమస్సును పోగొడుతుంది కాబట్టే... తమసోమా జ్యోతిర్గమయా అని ప్రార్థిస్తారు. అజ్ఞానాన్ని పోగొట్టి అంధకారాన్ని తొలగించే ఈ జ్ఞానం అనే దీపాన్ని కార్తీకమాసంలో వెలిగిస్తే విశేష ఫలితం ఉంటుంది

ముఖ్యంగా కృత్తికా నక్షత్రంలో పౌర్ణమి ఘడియలు ఉంటాయి కాబట్టే కార్తీకం అనే పేరొచ్చింది. కృత్తిక అగ్ని సంబంధిత నక్షత్రం. అగ్నికి సూక్ష్మ రూపం దీపం..అందుకే ప్రత్యక్ష దైవాల్లో ఒకటైన అగ్నిని ఆరాధించడమే ఆంతర్యం. అగ్ని రూపంలో ఆ భగవంతుడికి కృతజ్ఞతలు తెలియజేయడమే దీపం. ఏ ఇంట్లో నిత్యం దీపం వెలుగుతుందో ఈ ఇంట ఈతిబాధలకు తావుండదు, ప్రతికూల శక్తులు అడుగుపెట్టలేవు. ఇక ఏడాది మొత్తం కుదరని వారు ఆ ఫలితాన్ని పొందడం కోసమే కార్తీక పౌర్ణమి రోజు 365 వత్తులతో దీపాన్ని వెలిగిస్తారు.

365 వత్తుల దీపాన్ని శివాలయం, వైష్ణవ ఆలయంలో వెలిగించవచ్చు..అవకాశం లేకపోతే ఇంట్లో తులసి మొక్క దగ్గర వెలిగించి నమస్కరించవచ్చు. పౌర్ణమి ఘడియలు ఉన్న సమయంలో దీపం వెలిగిస్తే సరిపోతుంది. పున్నమి కాంతుల్లో వెలిగిస్తే ఇంకా శుభం..

పరమం.. పవిత్రం.. కార్తీక పౌర్ణమి

కార్తీక పౌర్ణమి వేళ గిరి ప్రదక్షిణం

శివం పంచభూతాత్మకం..పంచభూతాల స్వరూపుడైన శివుడు లింగరూపంలో వెలసిన 5 ప్రదేశాలే పంచభూతలింగాలు. వాటిలో ఒకటి అరుణాచలం. ఇక్కడ విశిష్టత ఏంటంటే దేవుడు కొండపై కాదు కొండే దేవుడిగా వెలసిన క్షేత్రం ఇది. ఇక్కడ శంకరుడు అగ్నిలింగంగా కొలువయ్యాడు. అగ్నితత్వానికి నిదర్శనంగా అరుణాచలం కొండ ఎర్రగా కనిపిస్తుంది. ఈ క్షేత్రంలో గిరిప్రదిక్షిణ చేస్తే సాక్షాత్తూ పరమేశ్వరుడి చుట్టూ తిరిగినట్టే. అయితే కొండచుట్టూ ప్రదక్షిణం చేయడం వల్ల ఈ మార్గంలో చాలా ఆలయాలు, తీర్థాలు ఉన్నాయి. వాటిలో 44 ప్రధానమైన ప్రదేశాలున్నాయి. ఇవన్నీ చూసుకుంటూ గిరిప్రదక్షిణ చేస్తే అద్భుతమైన ఫలితం పొందుతారు. అష్టదిక్పాలకులు అధిపతులుగా 8 శివలింగాలు.. 8 నందులు ఉన్నాయి. ఆలయ ప్రధాన గోపురం రెండో ప్రాకారంలో బ్రహ్మతీర్థం నుంచి గిరిప్రదక్షిణ ప్రారంభించాలి...గోపురం కింద శక్తి గణపతిని దర్శించుకుని బ్రహ్మతీర్థంలో నీళ్ల తలపై చల్లుకుని...బ్రహ్మలింగానికి నమస్కరించాక ప్రదక్షిణ మొదలవుతుంది...ఈ క్షేత్రానికి అధిపతి రాహువు.. ఇక్కడ స్వామిని దర్శించుకుంటే దుష్టగ్రహబాధలు తొలగిపోయి కీర్తి ప్రతిష్టలు వస్తాయని భక్తుల విశ్వాసం.

కార్తీక పౌర్ణమికి పూజలు, వ్రతాలు

కార్తీక పౌర్ణమి హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో ఒకటి. ఈ రోజున ఆకాశంలో చంద్రుడు పూర్తి ప్రకాశంతో ప్రకాశిస్తూ దర్శనం ఇస్తాడు. ఆ రోజు రాత్రి సమయంలో కూడా కాంతి వాతావరణం ఉంటుంది. అందుకే దీనిని దీపాల పండుగ అని కూడా అంటారు. కార్తీక పౌర్ణమి చాలా పవిత్రమైన పండుగగా పరిగణించబడుతుంది. ఈ రోజున విష్ణువు, శివుని పూజిస్తారు. ఈ రోజున పూజించడం దానం చేయడం వల్ల అనేక రెట్లు పుణ్యం లభిస్తుంది. ఈ రోజున కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ఆశించిన ఫలితాలను పొందుతారు. ఈ రోజున స్నానం, దానం, పూజలు చేస్తే సర్వపాపాలు నశించి మోక్షం లభిస్తుందని విశ్వాసం. కార్తీక పౌర్ణమికు సంబంధించి అనేక పురాణ కథలు ఉన్నాయి. ఈ రోజున శ్రీకృష్ణుడు గీతా ప్రబోధించినట్లు ఓ నమ్మకం. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో కార్తీక పూర్ణిమను వివిధ రకాలుగా జరుపుకుంటారు. ఈ రోజున ప్రజలు నదులలో స్నానాలు చేస్తారు, దీపాలు దానం చేస్తారు. ప్రత్యేక పూజలను చేస్తారు. ఈ రోజు దానం చేయడం వలన చాలా పుణ్యం లభిస్తుందని ఓ నమ్మకం. ఈ రోజున విష్ణువు లక్ష్మీదేవి లతో పాటు శివుడుని పూజిస్తారు. కార్తీక పౌర్ణమి రోజున చంద్రుడు.. కుజుడు ఒకరి రాశిలో మరొకరు ఉంటారు. దీంతో ఈ రోజున అరుదైన యోగాలు ఏర్పడుతున్నాయి. కార్తీక పౌర్ణమి నాడు అర్ధరాత్రి గజకేసరి రాజయోగం ఏర్పడుతోంది. ఈ రోజున బుధాదిత్య రాజ్యయోగం కూడా ఏర్పడుతోంది. ఆ తర్వాత 30 ఏళ్ల తర్వాత కార్తీక పౌర్ణమి నాడు శశ రాజయోగం ఏర్పడుతుంది. శని 30 సంవత్సరాల తర్వాత కుంభరాశిలోకి ప్రవేశిస్తున్నాడు. అటువంటి పరిస్థితిలో కార్తీక పౌర్ణమి రోజున దానాలు చేసినా అనేక రకాల ఫలితాలు దక్కుతాయని నమ్మకం.

కార్తీక పౌర్ణమి రోజున నదీ స్నానమాచరిస్తారు. నదీ తీరం వద్ద దీపాలు వెలిగిస్తారు. కార్తీక పూర్ణిమ రోజున దీపదానం చేయడం చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. ఈ రోజున నదిలో, చెరువులో దీపాలను విడిచి పెట్టడం వలన అన్ని రకాల సమస్యలు తొలగిపోయి రుణ విముక్తులు అవుతారని విశ్వాసం. కార్తీక పౌర్ణమి రోజున ఇంటి ప్రధాన ద్వారం వద్ద మామిడి ఆకులతో చేసిన తోరణం కట్టి, ఇంటి చుట్టూ దీపాలు వెలిగించడం వలన జీవితంలో కలిగే అడ్డంకులు తొలగి సంతోషంగా ఉంటారు.

నేడు గురునానక్ జయంతి

సిక్కు మతస్థులకు పరమపవిత్రం

సిక్కులు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగలలో గురునానక్ జయంతి ఒకటి. ఈ పండుగను ప్రతి సంవత్సరం కార్తీక మాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. దీనిని 'గురుపర్వ' లేదా 'ప్రకాష్ పర్వ' అని కూడా అంటారు. సిక్కు మతాన్ని స్థాపించిన గురునానక్ దేవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ పండుగను జరుపుకుంటారు. గురునానక్ దేవ్ జీ సిక్కు మతాన్ని స్థాపించాడు. ఇతను సిక్కు మతస్తుల మొదటి గురువు. గురు నానక్ జయంతి పండుగ సిక్కులకు చాలా ప్రత్యేకమైనది. ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఈ రోజున అన్ని గురుద్వారాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం గురునానక్ జయంతి పండుగను కార్తీక మాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఈ సంవత్సరం కార్తీక మాసం పౌర్ణమి తిథి నవంబర్ 15వ తేదీన వచ్చింది కనుక గురునానక్ జయంతి శుక్రవారమే జరుపుకుంటారు. ఈ సంవత్సరం గురునానక్ 555వ జయంతిని జరుపుకోనున్నారు. గురునానక్ 1469వ సంవత్సరంలో కార్తీక పౌర్ణమి రోజున జన్మించారని.. అప్పటి నుంచి నేటి వరకు ఆయన జయంతిని ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున ఎంతో ఘనంగా జరుపుకుం టున్నారు. 'అఖండ మార్గం' గురునానక్ జయంతికి రెండు రోజుల ముందు నిర్వహించబడుతుంది. దీనిలో గురు గ్రంథ్ సాహిబ్ ను 48 గంటలపాటు నిరంతరం పఠిస్తారు. ఈ పఠనం గురునానక్ జయంతి రోజున ముగుస్తుంది. గురునానక్ జయంతి రోజున ఉదయం 'నగర కీర్తన' నిర్వహిస్తారు. నగర కీర్తనలో సిక్కులు షాబాద్ కీర్తనను పాడతారు. గురుగ్రంథ సాహిబ్‌ను ఊరేగింపులో తీసుకువెళతారు. ఈ రోజు గురుద్వారాల లో కీర్తనలు , ఉపన్యాసాలు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇక్కడ గురునానక్ దేవ్ జీ బోధనలను వినిపిస్తారు. ఇలా సిక్కులు తమ గురువు చెప్పిన సందేశాలను గుర్తు చేసుకుంటారు. వాటి నుంచి ప్రేరణ పొందుతారు. అలాగే గురుద్వారాలలో ప్రత్యేక లంగర్ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో అన్ని మతాలు, కులాల ప్రజలు ఒకచోట కూర్చొని భోజనం చేస్తారు. లంగర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం సమానత్వం, సోదరభావం సందేశాన్ని అందించడం. ఈ సందర్భంగా కొన్ని చోట్ల దీపాలు వెలిగించి గురుద్వారాలను అలంకరిస్తారు. ఈ రోజున ప్రజలు పేదలకు ఆహారాన్ని అందిస్తారు. బట్టలు దానం చేయడం, సామాజిక సేవకు సంబంధించిన పనులు చేయడం వంటి సేవ, దానధర్మాలను కూడా చేస్తారు.గురునానక్ దేవ్ జీ ఎల్లప్పుడూ సమానత్వం, ప్రేమ, సేవ, నిజాయితీ సూత్రాలను ఉద్ఘాటించారు. ఈ రోజున ప్రజలు కుల, మతాలకు అతీతంగా అందరి పట్ల సోదరభావం, సహన స్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించాడు. గురునానక్ దేవ్ జీ భగవంతుని నామాన్ని జపించండి, నిజాయితీగా పని చేయండి.. పేదవారికి పంచి అనంతరం తినండి అని చెప్పాడు. ఈ పండుగ నిస్వార్థ సేవా స్ఫూర్తిని, మానవత్వం గురించి అయన చెప్పిన విషయాలు జీవితంలో అనుసరించడానికి, అమలు చేయడానికి ఒక పవిత్ర సందర్భం.

డిప్యూటి స్పీకర్‌గా రఘురామ బాధ్యతలు

- స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టిన అయ్యన్న, బాబు, పవన్
- నాటునాటు ఎంత పాపులరో... రఘురామ రచ్చబండ అంతపాపులర్
- ఎంపిగా ఉన్న రఘురామను కస్టోడియల్ టార్చర్ పెట్టి హింసించారు
- ఆనాటి ప్రభుత్వ తీరును వివరించిన సిఎం చంద్రబాబు
- మిమ్ములను రాకుండా చేసిన వారే.. సభకు రాకుండా పోయారన్న పవన్

అమరావతి, నవంబర్14: శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామకృష్ణరాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రఘురామను స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టారు. దీంతో ఆయన డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రఘురామను చంద్రబాబు, పవన్, అయ్యన్నపాత్రుడు అభినందించారు. అనంతరం తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలు స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలో నాటు నాటు పాట ఎంత పాపులర్ అయ్యిందో.. రఘురామకృష్ణరాజు రచ్చబండ ప్రోగ్రాం రాజకీయాల్లో అంతే పాపులర్ అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు బాధ్యతలు చేపట్టిన తర్వాత అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా రఘురామకు సీఎం చంద్రబాబు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. తెలుగుబిడ్డగా పంచెకట్టులో వచ్చిన రఘురామ.. స్పీకర్ స్థానానికి నిండుతనం తీసుకొచ్చారని చంద్రబాబు కొనియాడారు. కొత్త బాధ్యతలో రఘురామను చూస్తుంటే సంతోషం కలుగుతోందన్నారు. 'ఒకే రోజులో ఫిర్యాదు, ఎఫ్ఐఆర్, అరెస్టు మూడూ జరిగాయి. శుక్రవారం అరెస్టు చేస్తే కోర్టు ఉండదు కాబట్టి జైల్లో పెట్టొచ్చని కుట్ర చేశారు. పోలీసు కస్టడీలో ఉన్న రఘురామపై దాడి చేయడం దారుణం. లాఠీలు, రబ్బర్ బెల్టులతో అరికాళ్లపై కొట్టారు. కొట్టినట్టు కోర్టులో చెబితే కస్టడీకి వచ్చినప్పుడు చంపేస్తామని బెదిరించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు పంపి వైద్య పరీక్షలు చేయాలని కోర్టు చెప్పింది. ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లకుండా నివేదికను తారుమారు చేసేందుకు యత్నించారు. వైద్యపరీక్షల నివేదిక కోర్టులో సమర్పించేందుకు ఆలస్యం చేశారు. రఘురామను తీసుకురావాలని కోర్టు చెబితే తీసుకెళ్లకుండా మొరాయించారు. చివరికి హైదరాబాద్ మిలిటరీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేశారు. ఆ నాటి సీఎం.. రఘురామకృష్ణరాజును పోలీసులతో కొట్టించి, ఆ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చూసి పైశాచిక ఆనందం పొందారు. రఘురామ ఎంపీగా పనిచేసిన ఐదేళ్లలో నియోజకవర్గానికి రానియ్యకపోతే.. రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు దగ్గరయ్యారు. పోరాట యోధుడిగా గెలిచిన రఘురామను అభినందిస్తున్నా. ఆ నాడు మిమ్మల్ని రాష్ట్రానికి రానీయని వాళ్లు.. నేడు మీ ముందు సభలోకి రాలేని, కూర్చోలేని పరిస్థితి వచ్చింది. ఇది.. దేవుడు రాసిన స్క్రిప్టు' అని చంద్రబాబు అన్నారు. పారిశ్రామిక వేత్తగా, రాజకీయ వేత్తగా ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణమరాజు గుర్తింపు తెచ్చుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖపట్నంలో గల ఆంధ్రాయూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఫార్మసీ చేశారని.. డిస్టెన్షన్‌లో రఘురామ పాస్ అయ్యారు. ఎడిబుల్ ఆయిల్‌లో కూడా ఆయన వ్యాపారం చేశారు. అప్పట్లో సిరీస్ ఫార్మాను ఆయన స్థాపించారు. డిప్యూటీ స్పీకర్ 2019లో నరసాపూర్ ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఏదైనా ముక్కుసూటిగా రఘురామ మాట్లాడుతారు. కల్మషం ఉండదు ముందు, వెనుక చూడకుండా మాట్లాడుతారు. ఎక్కడైనా తప్పులు ఉన్నప్పుడు కుండబద్దలు కొట్టినట్టు చెబుతారు. అదే రఘురామకు ఇబ్బందులు తెచ్చింది. జగన్ ప్రభుత్వం ఏపీలో టెర్రరిజన్ని స్పాన్సర్ చేసింది. అధినేత నిర్ణయాలతో విభేదించినప్పుడు కావాలంటే పార్టీకి దూరంగా ఉంటారు. అయితే రఘురామపై జగన్ ఏవిధంగా కుట్రపన్నారో చూశాం. ముందు బెదిరించారు తర్వాత భయపెట్టారు. ఏకపక్షంగా తన సొంత ఎంపీపై లేని రాజద్రోహం కేసును నమోదు చేసి మే 14న ఆయన పుట్టిన రోజున అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందాలని అరెస్టు చేశారు. ఒక ఎంపీని పోలీసు కస్టడీలో టార్చర్ చేయడం సీఐలు, ఐపీఎస్ అధికారులు దీనిలో పాల్గొనడం దేశంలో ఇదే మొదటిది, ఆఖరు సంఘటన కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ హయాంలో శుక్రవారం వస్తే ఎక్కడికక్కడ కూల్చివేతలు, అరెస్టులు చేశారు. గుంటూరు సీఐడీ ఆఫీసులో అయిదుగురు ముసుగులో వచ్చి రఘురామపై విపరీతంగా దాడి చేశారు. కాళ్లు కట్టి లాఠీలు, రబ్బర్ బెల్ట్‌తో ఐదుసార్లు అరికాళ్లపై గుర్తించలేని విధంగా కొట్టారు. అప్పటికే ఆయనకు హర్ట్ సర్జరీ అయ్యింది. అలాంటిది ఆయన పడుకున్న మంచంపై.. ఆయన గుండెలపై కూర్చోని హింసించారు. మంచానికి ఉండే కాళ్లు కూడా విరిగిపోయాయి. మామూలుగా సీఆర్పీఎఫ్ సెక్యూరిటీ కూడా లేకుండా పంపించేశారు. రచ్చబండ పెట్టి మాజీ ముఖ్యమత్రి జగన్ బెయిల్ రద్దు చేయమంటావా అన్నారు. సర్కిల్ ఇన్స్పెపెక్టర్, హెడ్ కానిస్టేబుళ్లను బయటకు పంపి ముసుగు వేసుకొని వచ్చారు. సాయంత్రం వరకూ కోర్టులో రఘురామ కేసును విచారించకుండా ఆలస్యం చేశారు. ఆరోజు సాయంత్రం 5 గంటలకు గుంటూరు కోర్టులో విచారణ చేయించారు. కస్టడీలో కొట్టిన విషయం కోర్టులో చెబితే.. మళ్లీ కస్టడీకి వస్తావు చంపేస్తామని రఘురామను బెదిరించారు. మేజిస్ట్రేట్ వద్దకు వచ్చాక ధైర్యం చేసి రఘురామ ఆయన కాళ్లు చూపించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు పంపి రిపోర్టులు ఇవ్వాలని అడిగారు' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. 'ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లకుండా రిపోర్టును తారుమారు చేసి రఘురామను జైలుకు పంపారు. ఇదే సమయంలో ఏపీ హైకోర్టులో కూడా కేసు విచారణ జరుగుతోంది. మధ్యాహ్నం 12 గంటలకు కోర్టు సమావేశం అయ్యింది. రిపోర్టు అడిగితే సాయంత్రం 6 గంటలకు ఇచ్చారు. రఘురామను తీసుకురాలేమని పోలీసులు మొరాయించారు. సుప్రీంకోర్టు వేకేషన్ బెంచ్‌లో కేస్ వేశారు. హైదరాబాద్‌లో మిలటరీ ఆస్పత్రికి రఘురామను రిఫర్ చేశారు. అప్పుడు కూడా మోరాయించారు. ఆయనను తరలించకపోతే తెలంగాణ ఛీఫ్ జస్టిస్ నియమించే న్యాయాధికారి సమక్షంలో పరీక్షలు నిర్వహించి రిపోర్టు ఇవ్వాలన్నారు. మిలటరీ ఆస్పత్రిలో కూడా మభ్యపెట్టే పరిస్థితి చేశారు. సభ్యతగా ఉండదని ఆ వ్యక్తి పేరు చెప్పడం లేదు. మూడురోజుల పాటు ట్రీట్‌మెంట్ ఇచ్చాక సుప్రీంకోర్టు రఘురామకు బెయిల్ ఇచ్చింది. ఇక్కడితో కక్ష ఆగలేదు. నర్సాపూర్ లోక్‌సభ పరిధిలో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణకు వెళ్లాలనుకుంటే రఘురామను వెళ్లనీయలేదు. ఆయన వెళ్తే పిడుగురాళ్ల, సత్తెనపల్లిలో రైళ్లను తగులబెట్టాలని కుట్ర చేశారు. నియోజకవర్గానికి ఆయనను రానీయకపోతే చివరకు రచ్చబండ పెట్టి ప్రజలకు జరిగిన విషయం చెప్పి వారి ఆదరణ పొందారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో మిమ్మల్ని అడుగు పెట్టనివ్వమని ఛాలెంజ్ చేసిన వాళ్లే ఈ రోజు మీ ముందు సభలో అడుగు పెట్టలేకపోయారని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కర్మ అంత బలంగా ఉంటుందని పవన్ కల్యాణ్ అన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన రఘురామకృష్ణరాజుకు పవన్ అభినందనలు తెలిపారు. ఆయన పోరాట పటిమను కొనియాడారు. 'ఉండి నియోజకవర్గం నుంచి 56వేల పైచిలుకు ఓట్లతో గెలిచి మీరు అసెంబ్లీకి వచ్చారు. గత ప్రభుత్వం రాజకీయాలను నేరమయం చేసింది. నేరస్థులు అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో మొన్నటి వరకూ చూశాం. గత ప్రభుత్వంలో అందరూ ఏదో రకంగా ఇబ్బందులు పడ్డారు. రాజకీయాల్లో నేరస్థులకు స్థానం ఉండకూడదు. దురదృష్టవశాత్తూ 2019లో నేరస్థులు అధికారంలోకి వచ్చారని పవన్ అన్నారు.

పారిశ్రామిక ప్రగతి లక్ష్యంగా మళ్లీ అడుగులు

2024-29 మధ్య రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం

పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0ను ప్రవేశ పెట్టిన భరత్

అమరావతి,నవంబర్14: పారిశ్రామిక ప్రగతి లక్ష్యంగా ఎపి మళ్లీ అడుగులు వేస్తున్నదని, సిఎం చంద్రబాబు విజనరీ కారణంగా పారిశ్రామిక వేత్తలు మొగ్గు చూపుతున్నారని, 2024-29 మధ్య కాలంలో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నామని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఏపీ పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0ను టీజీ భరత్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన సభలో మాట్లాడారు.ాఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంగా మార్చుకున్నాం. ఎంఎస్ఎంఈలను బలోపేతం చేయడం కూడా ఈ పాలసీ లక్ష్యం. నాలుగు కేటగిరీలుగా పరిశ్రమల్ని వర్గీకరించి ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించాం. ఉపాధి కల్పన ఆధారంగా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కర్బన రహిత పరిశ్రమలకు, తొలుత ఏర్పాటు చేసే 200 పరిశ్రమలకు కూడా ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయి' అని మంత్రి వివరించారు. 'జగన్ పాలన కారణంగా పారిశ్రామికవేత్తలు ఏపీని ఉత్తర కొరియాతో పోల్చారు. అధికారంలోకి వస్తూనే పీపీఏలను రద్దు చేయటం వల్ల ఏపీకి వచ్చిన అపప్రధ ఇదని అన్నారు. ఇటీవల దుబాయ్‌లో జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సులో ఏపీ సానుకూలతల గురించి వివరించా. గతంలో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన చంద్రబాబు మళ్లీ ఏపీలో అధికారంలో ఉన్నారని తెలియజేశా. ప్రత్యేకించి రూ.83వేల కోట్ల విదేశీ పెట్టుబడులు ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 5 లక్షల ఉద్యోగాలతో పాటు, 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం. ఏరోస్పేస్, ఈవీలు, బయోటెక్నాలజీ, పునరుద్పాదక విద్యుత్, సెమీకండక్టర్ పరిశ్రమలు ఏపీకి తీసుకొచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. పోర్టులకు దగ్గరగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రవాణా వ్యయం తగ్గుతుంది. అందుకే అక్కడ ప్రత్యేక కారిడార్‌లు ఏర్పాటు చేస్తున్నాం్ణ తెలిపారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై పోరాటం

- సిఐటియూ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం

విశాఖపట్నం,నవంబర్14: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన పోరాటం మరింత ఉధృతం చేయడంలో భాగంగా ప్రధానమంత్రికి మరోమారు పోస్టుకార్డులు పంపిస్తున్నామని స్టీల్‌ఎ÷-లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ తెలిపారు. స్టీల్‌ప్లాంట్ సెంట్రల్ స్టోర్ జంక్షన్ వద్ద యూనియన్ ఆధ్వర్యాన గురువారం పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయోధ్యరామ్ మాట్లాడుతూ? విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలని, సొంత గనులను కేటాయించాలని డిమాండ్ చేశారు. రూ. పదివేల కోట్లు సహాయం చేస్తే ఎ÷-లాంట్‌ను పూర్తిస్థాయి సామర్థ్యంతో నడపడంతో పాటు యువతకు, నిర్వాసితులకు కొత్త ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. ఏటా రూ.ఐదు వేల కోట్లు పన్నులు ప్రభుత్వానికి వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. సామాన్య ప్రజలకు మెడికల్ ఆక్సిజన్ అందుతుందని, రైతులకు పుష్కల బ్రాండ్ పేరుతో అమ్మోనియా లభిస్తుందని, ప్రజలకు చౌకగా స్టీల్ అందించే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ విధానాన్ని విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ పోస్టుకార్డు ఉద్యమంలో యూనియన్ అధ్యక్షులు వైటి.దాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి.అప్పారావు, గంగాధర్, టివికె.రాజు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్టీల్‌ఎ÷-లాంట్‌లో ఉన్న అన్ని విభాగాల నుంచి పోస్టుకార్డు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.

గడచిన ఐదేళ్లలో 227 ఎంవోయూలు

అయినా పైసా పెట్టుబడి రాలేదు

- ఐదేళ్లలో కరెంట్ ఛార్జీలు, పన్నులతో పరిశ్రమలకు దెబ్బ
- నియోజకవర్గానికో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తాం
- ఆర్థిక సంస్కరణలతో ఐటి విస్తరణకు పెద్దపీట
- అసెంబ్లీలో సిఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి,నవంబర్14: గడచిన ఐదేళ్లలో 227 ఎంవోయూలు జరిగినా రాష్ట్రానికి పైసా పెట్టుబడి రాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లలో పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచటం వల్ల పరిశ్రమలు మనుగడ సాధించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. 175 నియోజకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామని సిఎం వివరించారు.. పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాం అని సీఎం తెలిపారు. 1995 కంటే ముందు లైసెన్స్ రాజ్ కారణంగా పెట్టుబడులు రాలేదు. ఆ తర్వాత ఆర్థిక సంస్కరణల కారణంగా ఏపీలోనూ ఐటీని ప్రోత్సహించగలిగాం. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగువారే ఉన్నారంటే అప్పటి విధానపరమైన నిర్ణయమే కారణం అన్నారు. 2047 నాటికి భారత్ నంబర్ వన్ దేశంగా తయారైతే ఏపీ కూడా దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉండాలనే ఈ పాలసీలు తీసుకొచ్చాం. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ప్రాధాన్యత. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా విధానం మార్చుకున్నాం. ఉత్పత్తి వ్యయం తగ్గించటం, బ్రాండ్.. ఇలా అన్ని అంశాల్లోనూ దృష్టి పెట్టాం అని వివరించారు. ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతాం. పెట్టుబడి ప్రాజెక్టులు అనుకున్న సమయానికే మొదలయ్యేలా ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశాం. రియల్ టైమ్‌లోనే అనుమతుల జారీ, సెల్ఫ్ సర్టిఫికేషన్ అంశాన్ని కూడా తీసుకురావాలని భావిస్తున్నాం. సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం. ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలన్నది మా విధానం అని సిఎం అన్నారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీని.. అన్ని రాష్ట్రాల విధానాల్ని అధ్యయనం చేసి రూపొందించాం. ఏ విధానమైనా 2024-29 వరకూ అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటాం అన్నారు.

నేడుఢిల్లీకి సిఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన ఖరారు అయింది. శుక్రవారం మధ్యాహ్నం 1.00 గంటకు సీఎం చంద్రబాబు ఢిల్లీ బయలు దేరి వెళ్లనున్నారు. అందుకోసం వెలగపూడిలోని సచివాలయం ఎదురుగా ఉన్న హెలి ప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీకి వెళ్లనున్నారు. సాయంత్రం 3:45 గంటలకు సీఎం చంద్రబాబు ఢిల్లీ చేరుకుంటారు. ఈ ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో ఆయన భేటీ కానున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారితో ఆయన చర్చించనున్నారు.

వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాగ్వాదం

వైసీపీ నేతలను నిలదీసిన మంత్రి లోకేశ్‌కుమార్

అమరావతి, నవంబర్ 14 : ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో గురువారం వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా పారిపోయారంటూ మంత్రి డోలా ఎద్దేవా చేశారు. మంత్రి డోలా వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014 19 మధ్య నాటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పారిపోలేదా? అంటూ టీడీపీ సభ్యులను వైసీపీ సభ్యులు నిలదీశారు. దీంతో వైసీపీ ఎమ్మెల్సీల వ్యాఖ్యలపై ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. గత ప్రభుత్వంపై చంద్రబాబు రెండేళ్లు సభలో ఉండి పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన తల్లిని అవమానించడంతోనే సభను నుంచి ఆయన చాలెంజ్ చేసి వెళ్లిపోయారన్నారు. అయినా చంద్రబాబు అసెంబ్లీకి రాకున్నా.. తమ పార్టీ ఎమ్మెల్యేలు వచ్చారన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ వెంటనే ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ జోక్యం చేసుకున్నారు. తల్లిని అవమానించిన వారిని తాము ప్రోత్సహించమని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వారికి టికెట్లు ఇస్తే.. ప్రోత్సహించినట్లు కాదా? అని బొత్స సత్యనారాయణను ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు.

జీడిమామిడి బోర్డు కోసం కృషి

అసెంబ్లీలో వ్యవసాయమంత్రి అచ్చన్న

అమరావతి, నవంబర్14: జీడిమామిడి మద్దతు ధర ప్రకటించడానికి మా వంతు కృషి చేస్తున్నామని అసెంబ్లీలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు అన్నారు. జీడిమామిడి మద్దతు ధర కోసం కేంద్రానికి లేఖ రాశానని, జీడిమామిడి పండుకు చాలా విలువ ఉందన్నారు. బైప్రోడక్టు గా చాలా ఆదాయం ఇస్తుంది. కొబ్బరి చెట్ల కోసం గత ఐదేళ్ళలో వైకాపా ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. మేం కొత్త చెట్లు ఇస్తాం లాభసాటిగా తయారు చేస్తాం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు . ఉద్దానం ప్రాంతంలో ఒక కోకోనట్ పార్కు కావాలని అడిగారు. పూర్తి పశీలన చేసి నిర్ణయిస్తామని ఆయన అన్నారు. జీడిమామిడి బోర్డు గురించి సీఎం, కేంద్రమంత్రి దృష్టిలో పెట్టారు. శ్రీకాకుళంలో జీడిమామిడి బోర్డు పెడతామన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలలో కొన్ని కీలకమైన చట్ట సవరణలపై శాసనసభలో ఆంధప్రదేశ్ ప్రభుత్వం బిల్లులను ప్రవేశపెట్టింది. పంచాయితీరాజ్ చట్ట సవరణ బిల్లు 2024తోసహా మున్సిపల్ చట్టాల సవరణ బిల్లు 2024ను ప్రభుత్వం శాసనసభకు సమర్పించింది. వీటితోపాటు ఏపీ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు, క్రమబద్ధీకరణ చట్ట సవరణ బిల్లులను ఆర్థిక మంత్రి పయ్యవుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అయితే.. ఈ నేపథ్యంలోనే జీడిమామిడి బోర్డు పెట్టాలని సభ్యులు కోరడంతో.. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్ళుగా ఏ శాఖ చూసినా ఏమున్నది అన్నట్టుగా తయారైంది. అయితే జీడిమాడి రైతులకు న్యాయం చేస్తామని అన్నారు.

మహిళలకు డ్రోన్ శిక్షణ

అమరావతి,నవంబర్14: రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అమరావతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. 'ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్‌సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. డ్రోన్ దీదీ కేంద్ర పథకం ద్వారా సాగులో 10వేల మందికిపైగా డ్వాక్రా మహిళలకు డ్రోన్ పైలట్ శిక్షణ ఇస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలో భాగంగా ప్రతి ఉత్పత్తికి క్లస్టర్ ఏర్పాటు చేస్తాం' అని సీఎం వివరించారు.

గంజాయి తాగుతూ పట్టబడ్డ విద్యార్థులు

వరంగల్,నవంబర్14: వరంగల్ జిల్లాలోని ఎస్సార్ యూనివర్సిటీలో గంజాయి కలకలం రేపింది. గంజాయి తాగుతూ ఐదుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. గంజాయి సేవిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం యూనివర్సిటీకి వెళ్లిన నార్కోటిక్ టీమ్.. ఐదుగురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హాస్టల్ గదుల్లో సోదాలు చేసి నిల్వ ఉన్న గంజాయి నార్కోటిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తాగుతూ పట్టుబడ్డ విద్యార్థులను నార్కోటిక్ బ్యూరో పోలీసులు హసన్ పర్తి పోలీస్ స్టేషన్లో అప్పగించారు. క్యాంపస్‌లో విద్యార్థులు గంజాయి తాగుతూ పట్టుబడటంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

శబరిమలకు ప్రత్యేక రైళ్లు

అనంతపురం, నవంబర్ 14: ప్రయాణికుల రద్దీ నియంత్రణకు శబరిమలకు గుంతకల్లు డివిజన్ మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. కాచిగూడ-కొట్టాయం-కాచిగూడ (వయా గుత్తి) ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాచిగూడ-కొట్టాయం (నం. 07133) రైలు ఈ నెల 14, 21, 28 తేదీల్లో కాచిగూడలో మధ్యాహ్నం 3-40 గంటలకు బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 6-50 గంటలకు కొట్టాయం చేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07134) ఈ నెల 15, 22, 29 తేదీల్లో కొట్టాయంలో రాత్రి ఎనిమిదిన్నరకు బయలుదేరి, మరుసటిరోజు రాత్రి 11-40 గంటలకు కాచిగూడకు చేరుతుందన్నారు. అలాగే హైదరాబాదు-కొట్టాయం (నం. 07135) రైలు (వయా గుంతకల్లు) ఈ నెల 19, 26 తేదీల్లో మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాదులో బయలుదేరి, మరుటిరోజు మధ్యాహ్నం 4-10 గంటలకు కొట్టాయం చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07136) ఈ నెల 20, 27 తేదీల్లో కొట్టాయంలో సాయంత్రం 6-10 గంటలకు బయలుదేరి మరుటిరోజు రాత్రి 11-45 గంటలకు హైదరాబాదుకు చేరుతుందన్నారు. నాందేడ్-కొల్లాం (నం 07139) ప్రత్యేక రైలు (వయా గుంతకల్లు) ఈ నెల 16న నాందేడ్‌లో ఉదయం 8-20 గంటలకు బయుదేరి మరుసటి రోజు రాత్రి పదిన్నరకు కొల్లాం చేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07140) ఈనెల 18న కొల్లాంలో తెల్లవారుజాము రెండున్నరకు బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 12 గంటలకు నాందేడ్‌కు చేరుతుందన్నారు. మౌలాలి-కొల్లాం ప్రత్యేక రైలు (నం. 07141) (వయా గుంతకల్లు) ఈనెల 23, 30 తేదీల్లో మౌలాలిలో మధ్యాహ్నం 2-45 గంటలకు బయలుదేరి, మరుసటిరోజు రాత్రి పదిన్నరకు కొల్లాం చేరుతుందన్నారు. దీని తిరుగుప్రయాణపు రైలు (నం. 07142) ఈ నెల 25, డిసెంబరు 2న కొల్లాంలో తెల్లవారుజాము రెండున్నరకు బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 1 గంటకు మౌలాలికి చేరుతుందని వివరించారు.

వయ్యారి చిత్రం

మౌని రాయ్



కడపకు వెళ్లనున్న రాంచర్..

కారణమిదే..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం గేమ్ ఛేంజర్ సినిమాతో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లోస్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2025 జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే ప్రమోషనల్ ప్లాన్‌తో ఫుల్ బిజీగా ఉంది గేమ్ ఛేంజర్ టీం. కాగా రాంచరణ్ ప్రఖ్యాతి గాంచిన ఏపీలోని కడప దర్గాను సందర్శించనున్నాడు. తాజా సమాచారం ప్రకారం నవంబర్ 18న జరుగనున్న 80వ దర్గా నేషనల్ ముషైరా ఘజల్ ఈవెంట్‌కు రాంచరణ్ ముఖ్యఅతిథిగా హాజరుకాబోతున్నాడు. ఈవెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలపై త్వరలోనే క్లారిటీ రానుందని టాక్. మరోవైపు రాంచరణ్ ఉప్పెన డైరెక్టర్ బుచ్చిబాబు సానతో చేయబోయే ఆర్‌సీ 16 షూటింగ్‌లో జాయిన్ కావాల్సి ఉంది. ఆర్‌సీ 16 మైసూర్ షెడ్యూల్‌కు సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది. గేమ్ ఛేంజర్‌లో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాజోలు సుందరి అంజలి, నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా

కెరీర్ ఆరంభంలో దక్షిణాదిలో ఓ వెలుగువెలిగింది పంజాబీ భామ రాశీఖన్నా. 'థాంక్యూ' సినిమా తర్వాత టాలీవుడ్‌లో కాస్త బ్రేక్ తీసుకున్న ఈ అమ్మడు ప్రస్తుతం 'తెలుసు కదా' అనే చిత్రంలో నటిస్తున్నది. హిందీలో ఆమె నటించిన 'ది సబర్మతీ రిపోర్ట్' చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. గుజరాత్ గోద్రా రైలు దహనం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ప్రమోషన్‌లో తన వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది రాశీఖన్నా. గతంలో తాను ప్రేమలో ఉన్నానని, అనుకోని కారణాల వల్ల బ్రేకప్ అయిందని తన విఫల ప్రేమను తలచుకొని భావోద్వేగానికి గురైంది. రాశీఖన్నా మాట్లాడుతూ 'నేను చాలా సున్నిత మనస్కురాలిని. కొన్నేళ్ల క్రిందట ఓ వ్యక్తిని గాఢంగా ప్రేమించాను. కానీ దురదృష్టవశాత్తు మేమిద్దరం విడిపోవాల్సి వచ్చింది. ఆ సమయంలో చాలా బాధపడ్డాను. కొన్ని నెలల పాటు డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా. ఆ తర్వాత ధైర్యాన్ని కూడగట్టుకొని కెరీర్ మీద దృష్టి పెట్టాను. నా శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యుల మద్దతు వల్ల ఆ క్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడ్డా' అని చెప్పింది. అ యితే తనతో ప్రేమాయణం నడిపిన వ్యక్తి గురించి ఎలాంటి వివరాలను వెల్లడించలేదు రాశీఖన్నా. దాంతో సదరు వ్యక్తి ఎవరోనని అభిమానులు ఆరా తీస్తున్నారు. రంజన్ చందేల్ దర్శకత్వం వహించిన 'ది సబర్మతీ రిపోర్ట్' ఈ నెల 15న విడుదల కానుంది.

నా దగ్గర ఆరు స్క్రిప్టులున్నాయి

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శివ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం కంగువ. పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రంలో సూర్య టైటిల్ రోల్‌లో నటించగా.. బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. బాబీ డియోల్ కీలక పాత్ర పోషించిన ఈ మూవీ తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మిక్స్ డ్ టాక్ తెచ్చుకుంటోంది. కాగా ఇదిలా ఉంటే ప్రమోషనల్ ఇంటర్వ్యూలో శివ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. రాబోయే రోజుల్లో భారీ ప్రాజెక్టులను నిర్మించే ప్లాన్ చేస్తున్నట్టు చేస్తున్నట్టు చెప్పాడు. కంగువలా ఔట్ ఆఫ్ ది బాక్స్ కాన్సెప్ట్‌తో ఐదు నుంచి ఆరు స్క్రిప్టులు నా దగ్గరున్నాయి. అవన్నీ డిఫరెంట్ జోనర్‌లో ఆసక్తికర నేపథ్యాలుంఅయి. దేవుడి ఆశీస్సులతో ఆ సినిమాలు చేస్తానని క్లారిటీ ఇచ్చాడు శివ. ఒకవేళ కంగువ అన్ని భాషల్లో బాగా వర్కవుట్ అయితే.. అది శివ ఇతర ఇండస్ట్రీల యాక్టర్లలో సినిమాలు చేసేందుకు ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిన కంగువ ఫ్రెంచ్, స్పానిష్, ఇంగ్లీష్ సహా ఎనిమిది భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. కంగువ చిత్రాన్ని నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేయగా.. ఓవర్సీస్ విషయానికొస్తే నార్త్ అమెరికాలో, యూకేలో యశ్ రాజ్ ఫిలిమ్స్ , సింగపూర్‌లో హోం స్క్రీన్, గల్ఫ్ దేశాల్లో రిలీజ్ చేశాయి. కంగువ బాక్సాఫీస్ కలెక్షన్లు ఎలా ఉండబోతున్నాయన్నది తెలియాల్సి ఉంది.

రౌడీ బాయ్.. శ్రీలీలతో భారీ కాంబినేషన్ వీడి.12తో ప్రేక్షకుల ముందుకు..?

రౌడీ బాయ్ 'విజయ్ దేవరకొండ' హీరోగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న సినిమా 'వీడి12'. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. 2025 సమ్మర్‌లో రిలీజ్ కానున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే రిలీజైన ఓ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ లుక్ అందరిని తెగ ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే మూవీ టీమ్ అప్డేట్స్‌తో హైప్ క్రియేట్ చేయాలనీ భావిస్తోంది. అయితే ఈ చిత్ర మేకర్స్ చేసిన ప్లాన్‌కి మీ మైండ్ బ్లైండ్ కావాల్సిందే. ఇంతకీ ఈ మూవీ మేకర్స్ ఎం ప్లాన్ చేశారంటే.. ఈ సినిమా టైటిల్ కూడా ఇంకా రివీల్ కాకపోవడంతో మేకర్స్ టైటిల్ టీజర్‌ని విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ టీజర్‌కి గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణని వాయిస్ ఓవర్ ఇచ్చేందుకు సంప్రదించారట మేకర్స్. దీనికి ఆయన కూడా సానుకూలంగా స్పందించారట. దీంతో రౌడీ బాయ్ ప్లస్ గాడ్ ఆఫ్ మాసెస్ కాంబినేషన్‌లో టీజర్ ఊహించుకుంటేనే గూస్ బంప్స్ వస్తున్నాయి అంటున్నారు ఫ్యాన్స్. 'మళ్ళీ రావా', 'జెర్సీ' వంటి సినిమాలతో ఫీల్ గుడ్ ఎమోషనల్ సినిమాలు అందించిన గౌతమ్ తిన్ననూరి ఈ సారి యాక్షన్ జోనర్ లోకి షిఫ్ట్ అయ్యాడు. ఈ సినిమా పోస్టర్ చూస్తేనే తెలిసిపోతుంది. ఇక విజయ్ దేవరకొండ కూడా ఈ సినిమాపై ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నాడు. ఇది మంచి కంబ్యాక్ ఫిల్మ్ కాబోతుందని విశ్లేషకుల మాట. ఈ గ్యాప్‌లో గౌతమ్ మరో చిన్న ప్రాజెక్ట్ తో థియేటర్ల ముందుకి రానున్నాడు.

అమిర్‌ఖాన్‌ను కలవనున్న దిల్‌రాజ్

టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు హిందీలో పలు సినిమాలు తెరకెక్కించాడని తెలిసిందే. అంతేకాదు ఇటీవలే బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్‌ను కలిసి ఓ ప్రాజెక్ట్ చేసే విషయమై చర్చించినట్టు వార్తలు తెరపైకి వచ్చాయి. టాలీవుడ్ లీడింగ్ డైరెక్టర్ వంశీపైడిపల్లి ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. కాగా వంశీపైడిపల్లి ఇటీవలే అమీర్ ఖాన్‌కు సినిమా లైన్‌ను వినిపించగా.. ఎక్జయిట్ అయిన అమీర్ ఖాన్ పూర్తి స్క్రిప్ట్‌తో రావాలని సూచించాడట. తాజాగా దీనికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. వంశీపైడిపల్లి స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశాడని.. త్వరలోనే దిల్ రాజుతో కలిసి ముంబైలో అమీర్‌ఖాన్‌ను కలువబోతున్నాడని బీటౌన్ సర్కిల్‌తోపాటు టాలీవుడ్‌లో వార్త ఒకటి హల్ చల్ చేస్తోంది. ఒకవేళ ఈ ప్రాజెక్టు ఒకే అయితే మాత్రం దిల్ రాజు హోం బ్యానర్‌లో వంశీపైడిపల్లి- అమీర్ ఖాన్ కాంబోలో రాబోయే భారీ డీల్ అని చెప్పక తప్పదు. మరి ఈ క్రేజీ ప్రాజెక్టుపై రాబోయే రోజుల్లో అధికారిక ప్రకటన ఏదైనా వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. ఇంతకీ దిల్ రాజు ఎలాంటి సినిమా ప్లాన్ చేశాడోనని ఇండస్ట్రీ సర్కిల్‌లో ఆసక్తికర చర్చ నడుస్తోంది.

ప్రమోషనల్ ప్లాన్ రెడీ

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ కాంపౌండ్ నుంచి వస్తోన్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారని తెలిసిందే. ఈ నేపథ్యంలో భారీ ప్రమోషనల్ ప్లాన్ రెడీ చేశారు. ఈ నెల 17న పాట్నాలోని గాంధీ మైదాన్ సాయంత్రం 5 గంటల నుంచి పుష్ప ది రూల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ షేర్ చేశారు మేకర్స్. మొత్తానికి పుష్పరాజ్ మేనియా ఈ సారి గట్టిగానే ఉండబోతుందని తాజా పోస్టర్ చెప్పకనే చెబుతోంది. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

టీమిండియా బిగ్ హిట్టర్, టీ20 సెన్సేషన్ రింకూ సింగ్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. సౌతాఫ్రికా పర్యటనలో రింకూ సింగ్ వరుసగా మూడు టీ20ల్లో విఫలమయ్యాడు. తొలి టీ20లో 11 పరుగులే చేసిన రింకూ సింగ్.. రెండో టీ20లో 9.. బుధవారం జరిగిన మూడో టీ20లో 8 పరుగులే చేశాడు. సెంచూరియన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో రింకూ సింగ్ బ్యాటింగ్ చేసిన విధానం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది.

ఆశించిన స్థాయిలో.. రాణించలేకపోతున్నాడు

అలవోకగా బంతిని బౌండరీ బయటకు పంపించే రింకూ సింగ్.. ఫుల్ టాస్ ఆడేందుకు కూడా తడబడ్డాడు. బంతిని కనెక్ట్ చేయలేక సతమతమయ్యాడు. చివరకు యార్కర్ బంతిని ఆడలేక క్లీన్ బౌల్డ్ అయ్యాడు. రింకూ సింగ్ తన చివరి 7 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 91 పరుగులు మాత్రమే చేశాడు. దాంతో రింకూ సింగ్‌కు ఏమైందని అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో మంచి ఫినిషర్‌గా గుర్తింపు పొందిన రింకూ సింగ్.. చిన్న ధోనీగా ప్రశంసలు అందుకున్నాడు.

కానీ గత కొద్దీ రోజులుగా ఆ స్థాయిలో రాణించలేకపోతున్నాడు. అయితే స్థిరంగా బ్యాటింగ్ చేసే అవకాశం రాకపోవడం వల్లే రింకూ సింగ్ తడబడుతున్నాడని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. రింకూ సింగ్ సాధారణంగా ఐదు, ఆరు స్థానాల్లో బ్యాటింగ్ చేస్తుంటాడు. కొన్నిసార్లు నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగుతాడు. చివర్లో వచ్చి విలువైన పరుగులు చేయడమే రింకూ సింగ్ బాధ్యత. కానీ గత కొన్ని రోజులుగా రింకూ సింగ్ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాడు. వీలైనంత త్వరగా రింకూ సింగ్ ఫామ్ అందుకోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 11 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో నాలుగు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. తిలక్ వర్మ (56 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్స్‌లతో 107) అజేయ శతకంతో చెలరేగగా.. అభిషేక్ శర్మ(25 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో ఆండిలే సిమలనె, కేశవ్ మహరాజ్ రెండేసి వికెట్లు తీయగా.. మార్కో జాన్సెన్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 208 పరుగులే చేసి ఓటమిపాలైంది. చివర్లో విధ్వంసకర హాఫ్ సెంచరీతో మార్కో జాన్సెన్(17 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 54) పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. హెన్రీచ్ క్లాసెన్(22 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 41) ధాటిగా ఆడాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ మూడు వికెట్లు తీయగా.. వరుణ్ చక్రవర్తి రెండు వికెట్లు పడగొట్టాడు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌కు తలో వికెట్ దక్కింది.

చరిత్ర సృష్టించిన వరుణ్ చక్రవర్తి..

టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో ఓ ద్వైపాక్షిక సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. సౌతాఫ్రికాతో బుధవారం జరిగిన మూడో టీ20లో మూడు వికెట్లు తీయడం ద్వారా వరుణ్ చక్రవర్తి ఈ ఫీట్ సాధించాడు. సౌతాఫ్రికా గడ్డపై జరుగుతున్న ఈ నాలుగు టీ20ల సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి దుమ్మురేపుతున్నాడు. తొలి టీ20లో మూడు వికెట్లు తీసిన వరుణ్ చక్రవర్తి.. రెండో టీ20లో ఐదు వికెట్లు పడగొట్టాడు. మూడో టీ20లో ధారళంగా పరుగులిచ్చినా మూడు వికెట్లు తీసాడు. మొత్తం 10 వికెట్లతో హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రికార్డును అధిగమించాడు. 2016లో శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో అశ్విన్ 9 వికెట్లు తీసాడు. గత 8 ఏళ్లుగా ఈ రికార్డ్ చెక్కుచెదరలేదు. గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌లో రవి బిష్ణోయ్ 9 వికెట్లు తీసినా అశ్విన్‌ను



అధిగమించలేకపోయాడు. ఈ జాబితాలో వరుణ్ చక్రవర్తి, అశ్విన్ తర్వాత దీపక్ చాహర్(2019లో బంగ్లాదేశ్‌తో 8 వికెట్లు), అక్షర్ పటేల్(2022లో ఆస్ట్రేలియాతో 8 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 11 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో నాలుగు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. తిలక్ వర్మ (56 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్స్‌లతో 107) అజేయ శతకంతో చెలరేగగా.. అభిషేక్ శర్మ(25 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో ఆండిలే సిమలనె, కేశవ్ మహరాజ్ రెండేసి వికెట్లు తీయగా.. మార్కో జాన్సెన్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 208 పరుగులే చేసి ఓటమిపాలైంది. చివర్లో విధ్వంసకర హాఫ్ సెంచరీతో మార్కో జాన్సెన్(17 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 54) పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. హెన్రీచ్ క్లాసెన్(22 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 41) ధాటిగా ఆడాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ మూడు వికెట్లు తీయగా.. వరుణ్ చక్రవర్తి రెండు వికెట్లు పడగొట్టాడు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌కు తలో వికెట్ దక్కింది.

టెండూల్కర్‌తో బ్యాటింగ్ పాఠాలు చెప్పించాలి

భారత మాజీ క్రికెటర్, మాజీ కోచ్ డబ్ల్యూవీ రామన్

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024లో భాగంగా నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా ఆస్ట్రేలియా-భారత్ జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టు ఇప్పటికే ఆసీస్ గడ్డకు చేరుకుని సాధన కూడా షురూ చేసింది. గత రెండు పర్యాయాలు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సాధించిన భారత్.. హ్యాట్రిక్‌పై గురి పెట్టింది. అయితే స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు పెద్దగా ఫామ్‌లో లేకపోవడం జట్టుకు కలవరపాటుకు గురిచేస్తోంది. ఆస్ట్రేలియా సిరీస్‌లో ఈ ఇద్దరే కీలకపాత్ర పోషించాల్సి ఉంటుంది. రోహిత్ శర్మ అడపాదడపా ఆడుతున్నా.. విరాట్ కోహ్లీ మాత్రం ఇటీవల చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. విరాట్ ఒక్క మంచి ఇన్నింగ్స్ ఆడితే చెలరేగిపోవడం ఖాయమని క్రికెట్ అభిమానులు అంటున్నారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నేపథ్యంలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌తో బ్యాటింగ్ పాఠాలు చెప్పించాలని భారత మాజీ క్రికెటర్, మాజీ కోచ్ డబ్ల్యూవీ రామన్ బీసీసీఐకి సూచించాడు. ఈ సిరీస్ కోసం కన్సల్టెంట్‌గా సచిన్‌ను నియమించుకోవాలన్నాడు. ఈ రోజుల్లో కన్సల్టెంట్‌ల నియామకం సర్వసాధారణం అని రామన్ పేర్కొన్నాడు. 'బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024 కోసం భారత్ జట్టు ఆస్ట్రేలియాలో ఉంది. టీమిండియాకు ప్రయోజనం చేకూరాలంటే నాదొక సూచన. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ సేవలను బీసీసీఐ వినియోగించుకోవాలి. ఆసీస్ టెస్ట్ సిరీస్ కోసం బ్యాటింగ్ కన్సల్టెంట్‌గా సచిన్‌ను నియమించాలి. తొలి టెస్టు, రెండో టెస్టుకు చాలా సమయం ఉంది. ఈ రోజుల్లో కన్సల్టెంట్‌ల నియామకం సర్వసాధారణం. నేను చెప్పింది ఓసారి బీసీసీఐ ఆలోచన చేయాలి' అని డబ్ల్యూవీ రామన్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. ఆస్ట్రేలియాపై 39 టెస్టులు ఆడిన సచిన్ 3,630 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా గడ్డపై 20 టెస్టులలో 1,809 రన్స్ బాదాడు. గతంలో ఇంగ్లండ్ పర్యటనకు ముందు కోహ్లీ ఇబ్బందిపడగా.. సచిన్ సలహాలతో రాణించాడు.

మహీంద్రా.. 5 స్టార్.. కంపెనీ 3 వాహనాలకు ఫైవ్ స్టార్

న్యూఢిల్లీ, ఋషి ప్రతినిధి : ప్రముఖ వాహన తయారీ సంస్థ మహీంద్రాకు చెందిన మూడు వాహనాలు భారత్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్టులో 5 స్టార్ రేటింగ్ సాధించాయి. భారత్ న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ కింద పెద్దవాళ్లు, పిల్లల భద్రతకు సంబంధించి ఈ రేటింగ్‌ను అందిస్తుంటాయి. తాజాగా ఈ జాబితాలో మహీంద్రాకు చెందిన మూడు వాహనాలు చోటు దక్కించుకున్నాయి. ఈ విషయాన్ని భారత్ ఎన్‌క్యాప్ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఎలక్ట్రిక్ వాహన శ్రేణిలో మహీంద్రా తీసుకొచ్చిన ఎక్స్‌యూవీ 400 క్రాష్ టెస్టులో 5 స్టార్ రేటింగ్ సాధించింది. మహీంద్రా నుంచి ఈ సత్తా చాటిన తొలి విద్యుత్ వాహనం ఇదే కావడం విశేషం. పెద్దల భద్రతకు సంబంధించి ఈవీ 32 పాయింట్లకు గానూ 30.38 పాయింట్లు సాధించింది. ఇక చిన్నారుల భద్రత విషయంలో 49 పాయింట్లకు గానూ 43 పాయింట్లు స్కోర్ చేసి 5 స్టార్ రేటింగ్ పొందింది. ఎక్స్‌యూవీ విద్యుత్ వాహనంతో పాటు మహీంద్రాకు చెందిన మరో రెండు వాహనాలు సైతం భారత్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్ట్‌లో 5స్టార్ రేటింగ్‌ను సొంతం చేసుకున్నాయి. ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ పెద్దలకు, చిన్నారుల భద్రతకు సంబంధించి 5 స్టార్ పొందింది. క్రాష్ టెస్ట్ 5స్టార్ రేటింగ్ సాధించిన తాజా మోడల్‌గా ఇది నిలిచింది. పెద్దల భద్రతకు సంబంధించి 29.36 పాయింట్లు, చిన్నారుల భద్రత విషయానికి గానూ 43 పాయింట్లు స్కోర్ చేసింది. భారత్ ఎన్‌క్యాప్ క్రాష్ రేటింగ్ సాధించిన మరో వాహనం మహీంద్రాకు థార్ రాక్స్. పెద్దల భద్రతకు సంబంధించి 31.09 పాయింట్లు, చిన్నారుల భద్రత విషయానికి గానూ 45 పాయింట్లు స్కోర్ చేసింది. పెద్దల భద్రత విషయంలో, చిన్నారుల భద్రతకు సంబంధించి 5 స్టార్ రేటింగ్‌ను పొందింది. దీంతో పాటు టాటామోటార్స్‌కు చెందిన టాటా నెక్సాన్, టాటా కర్వ్ కార్లు సైతం ఇప్పటికే భారత్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్ట్‌లో 5 స్టార్ రేటింగ్ సాధించాయి.

ట్రిపుల్ సెంచరీ సాధించిన లోమ్రోర్

ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా.. టీమిండియా ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. నవంబర్ 22 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ పెర్త్ వేదికగా జరగనుంది. ఒకవైపు పెర్త్ టెస్టు మ్యాచ్‌కు సిద్ధమయ్యే పనిలో భారత జట్టు బిజీగా ఉండగా.. మరోవైపు ఈ సీజన్‌లో రంజీ ట్రోఫీలో రాజస్థాన్ బ్యాట్స్‌మెన్ మహిపాల్ లోమ్రోర్ రెచ్చిపోయాడు. ఎలైట్ గ్రూప్ బి మ్యాచ్‌లో ఉత్తరాఖండ్‌పై మహిపాల్ లోమ్రోర్ ట్రిపుల్ సెంచరీ సాధించాడు. మహిపాల్ లోమ్రోర్ ఫస్ట్ క్లాస్ క్రికెట్ కెరీర్‌లో మొదటి ట్రిపుల్ సెంచరీని సాధించాడు. 253 బంతుల్లో తన డబుల్ సెంచరీని పూర్తి చేశాడు. అందులో 8 సిక్సర్లు, 18 ఫోర్లు కొట్టాడు. ఆ తర్వాత కూడా అదే దూకుడు బ్యాటింగ్ చేశాడు. దీంతో.. మహిపాల్ 357 బంతుల్లో తన ట్రిపుల్ సెంచరీని పూర్తి చేశాడు. మహిపాల్ 360 బంతుల్లో 13 సిక్సర్లు, 25 ఫోర్ల సాయంతో అజేయంగా 300 పరుగులు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో రాజస్థాన్ జట్టు 7 వికెట్లకు 660 పరుగులు చేసింది. రంజీ ట్రోఫీలో ట్రిపుల్ సెంచరీ చేసిన 43వ ఆటగాడిగా మహిపాల్ లోమ్రోర్ నిలిచాడు. ఈ టోర్నీ చరిత్రలో ఇది 47వ ట్రిపుల్ సెంచరీ. రంజీ ట్రోఫీలో ఓ ఆటగాడు మూడేళ్ల తర్వాత ట్రిపుల్ సెంచరీ సాధించిన ఘనత సాధించాడు. ఈ టోర్నీలో మహిపాల్ లోమ్రోర్ కంటే ముందు ట్రిపుల్ సెంచరీని సర్ఫరాజ్ ఖాన్ నమోదు చేశాడు. సర్ఫరాజ్ ఖాన్ 2020లో ముంబైతో యూపీ తరఫున ఆడుతున్నప్పుడు ఈ ఘనత సాధించాడు. సర్ఫరాజ్ ఖాన్ 391 బంతులను ఎదుర్కొని 301 పరుగులతో అజేయమైన ఇన్నింగ్స్ ఆడాడు.



చరిత్ర సృష్టించిన భారత్..

దక్షిణాఫ్రికాపై భారత్ 11 పరుగుల తేడాతో విజయఢంకా

సెంచూరియన్ వేదికగా ఉత్కంఠ భరితంగా సాగిన మూడో టీ20లో దక్షిణాఫ్రికాపై భారత్ 11 పరుగుల తేడాతో విజయఢంకా మోగించింది. నాలుగు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తొలి టీ20లో గెలిచి రెండో మ్యాచ్‌లో ఓడిన సూర్యసేన గొప్పగా పుంజుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 219 పరుగులు చేసింది. తెలుగు కుర్రాడు తిలక్ వర్మ (107 నాటౌట్‌బీ 56 బంతుల్లో, 8 ఫోర్లు, 7 సిక్సర్ల) సెంచరీతో కదంతొక్కాడు. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (50బీ 25 బంతుల్లో, 3 ఫోర్లు, 5 సిక్సర్లు) అర్ధశతంతో సత్తాచాటాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో మహరాజ్, సిమెలన్ చెరో రెండు వికెట్లు, జేన్సన్ ఒక్క వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో సౌతాఫ్రికా 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 208 పరుగులకు పరిమితమైంది. లక్ష్యఛేదనలో ఇన్నింగ్స్ మధ్య వరకు సఫారీలు పోటీలో లేనప్పటికీ జేన్సన్ (54 నాటౌట్‌బీ 17 బంతుల్లో, 4 ఫోర్లు, 5 సిక్సర్లు), హెన్రిచ్ క్లాసెన్ (41బీ 22 బంతుల్లో, 1 ఫోర్, 4 సిక్సర్లు) గొప్ప పోరాటంతో మ్యాచ్‌ను హోరాహోరీగా మార్చారు. కానీ అంతిమంగా భారత్ విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో టీమిండియా అరుదైన రికార్డులు సాధించింది. ఓ క్యాలెండర్ ఇయర్‌లో టీ20ల్లో అత్యధిక సార్లు 200ం స్కోరు సాధించిన జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టించింది. 2024లో భారత్ ఎనిమిది సార్లు ఈ ఘనత అందుకుంది. అంతకుముందు ఈ రికార్డు బర్మింగ్‌హామ్ బేర్స్ (2022), జపాన్ (2024) పేరిట ఉమ్మడిగా ఉంది. ఈ జట్లు ఏడు సార్లు 200ం స్లోరు సాధించాయి. అంతేగాక ఓ ఏడాది అత్యధిక వ్యక్తిగత సెంచరీలు నమోదు చేసిన జట్టుగా ఆర్సీబీ సరసన టీమిండియా నిలిచింది. అయిదు సెంచరీలతో సూర్యసేన.. ఆర్సీబీ (2016)-టీమిండియా (2023) గత రికార్డులను సమం చేసింది. ఈ ఏడాది సంజు శాంసన్ రెండు సెంచరీలు, రోహిత్ శర్మ, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ తలో సెంచరీ చేసిన సంగతి తెలిసిందే. అయితే అక్షర్ పటేల్ స్టన్నింగ్ క్యాచ్ మ్యాచ్‌ను మలుపు తిప్పింది. గట్టి పోటీనిచ్చిన దక్షిణాఫ్రికా ఓటమికి ప్రధాన కారణంగా నిలిచింది. కాగా, ఓ దశలో సౌతాఫ్రికా పోటీలోనే లేదు. 10 ఓవర్లకు దక్షిణాఫ్రికా 84/4తో నిలిచింది. కానీ హెన్రిచ్ క్లాసెన్‌తో కలిసి డేవిడ్ మిల్లర్ (18బీ 18 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. మిల్లర్ తనశైలికి విరుద్ధంగా జాగ్రత్తగా బ్యాటింగ్ చేశాడు. మరోవైపు మిల్లర్ మద్దతుగా క్లాసెన్ గేర్ మార్చి బౌండరీలతో హోరెత్తించాడు. 15 ఓవర్లకు వరకు జాగ్రత్తగా ఆడిన మిల్లర్ చివరి 5 ఓవర్లలో ఆకాశమే హద్దుగా చెలరేగాలనుకున్నాడు.

చరిత్ర సృష్టించిన అర్ష్‌దీప్ సింగ్..

టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత్ పేసర్‌గా నిలిచాడు. సౌతాఫ్రికాతో బుధవారం జరిగిన మూడో టీ20లో మూడు వికెట్లు తీయడం ద్వారా అర్ష్‌దీప్ సింగ్ ఈ ఫీట్ సాధించాడు. ఆఖరి ఓవర్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో హాఫ్ సెంచరీ సాధించిన మార్కో జాన్సెన్‌ను ఔట్ చేసిన అర్ష్‌దీప్ సింగ్ అత్యధిక వికెట్ల రికార్డుతో పాటు టీమిండియాకు విజయాన్నందించాడు. మొత్తం 92 వికెట్లతో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన పేసర్‌గా అర్ష్‌దీప్ సింగ్ గుర్తింపు పొందాడు. ఈ క్రమంలో భువన్వేశ్ కుమార్(90 వికెట్లు), జస్‌ప్రీత్ బుమ్రా(89 వికెట్లను)లను అధిగమించాడు. ఇక అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్లలో యుజ్వేంద్ర చాహల్ 96 వికెట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అర్ష్‌దీప్ సింగ్ మరో ఐదు వికెట్లు తీస్తే చాహల్‌ను కూడా అధిగమించనున్నాడు. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 11 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో నాలుగు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. తిలక్ వర్మ (56 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్స్‌లతో 107) అజేయ శతకంతో చెలరేగగా.. అభిషేక్ శర్మ(25 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు.

ధర్మం జీవన ఆధారం

ధర్మాన్ని కాపాడటం మన విధి. మన విధిని సరిగ్గా నిర్వహిస్తే మిగతా ప్రక్రియ అంతా ధర్మమే చూసుకుంటుంది. అందుకే పెద్దలు ధర్మో రక్షతి రక్షిత: అన్నారు. ఆ ధర్మాన్ని అలవర్చింది సనాతనం. అంటే ప్రాచీన భారతీయ జీవన విధానం. ఇక్కడ మనిషి ఎలా బతకాలో నేర్పించేదే సనాతన ధర్మం. సనాతన ధర్మం మతం కాదు.. ఒక జీవన విధానం అనేది స్పష్టం అవుతుంది. సనాతన ధర్మాన్ని ఎవరో పుట్టించలేదు. మనిషి తన నడవడికను బట్టి, అవసరాన్ని బట్టి క్రమశిక్షణతో ఏర్పర్చుకున్న సిద్ధాంతాల కలయిక.

మాలిగె అభిషేక్ కుర్మ
భజరంగ్ దళ్ విద్యానగర్ జిల్లా సంయోజక్

గోవుల సంరక్షణ మన భారతీయ ధర్మం. కానీ, మనలో ఆగ్రహాన్ని కట్టలు తెంచేలా గోవధ చేస్తున్న ముఠాలను తూలనాడాలి. వారి బారి నుంచి గోవులను రక్షించుకోవాలి.

సనాతర ధర్మానికి మూలం ఏంటి?
– దేవుడే సర్వాంతర్యామి (దేవుడు అన్ని చోట్ల వ్యాపించి ఉన్నాడు. విశ్వంలో మార్పు చెందేది ఏదైనా భగవంతుడు చేసేదే)

యుద్ధం మొదలైంది!

ఉన్నఫలంగా హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి వచ్చేసింది. పాశాండ మతాల నుంచి హిందూ ధర్మాన్ని రక్షించుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఇప్పుడు దేశంలో తలెత్తింది. వందల ఏళ్ల క్రితం హిందూ ధర్మంపై మొదలైన దాడి.. నేటికీ కొనసాగుతూనే ఉంది. తనను తాను కాపాడుకుంటూ వచ్చిన హిందూ ధర్మం.. ఇప్పుడు కొన్ని మూకల చేతుల్లో బందీ అయిపోతున్నది. దాన్నుంచి మన ధర్మం తన వైభవాన్ని తిరిగి దక్కించుకోవాలంటే.. మనం నడుం బిగించాల్సిందే. పిడికిలి ఎత్తాల్సిందే. యుద్ధాన్ని మొదలు పెట్టాల్సిందే. ఇప్పటికే ఎంతో మంది హిందూ ధర్మ ప్రచారకులు, ఔత్సాహికులు, ధర్మ పరిరక్షకులు యుద్ధాన్ని మొదలుపెట్టారు. ఆ యుద్ధంలో మనం కూడా ఓ సైనిక బలగాన్ని సృష్టించాలి. హిందూ ధర్మ భావనను చాటాలి. సనాతన ధర్మం ఎంత గొప్పదో ప్రపంచానికి గుర్తు చేయాల్సిన తరుణం ఇదే.

సుమన్ గునిశెట్టి

లవ్ జీహాద్ పేరుతో జరిగే మత మార్పిడులను అడ్డుకోవాల్సిన అవసరం కచ్చితంగా ఉంది. ఓ కమ్యూనిటీ యువకులు హిందూ బాలికలపై వేధింపులకు గురిచేస్తున్న ఘటనలు కోకొల్లలుగా టీవీల్లో, పత్రికల్లో చూస్తున్నాం, చదువుతున్నాం. ఈ మధ్యే శ్రీనగర్‌లో వేల మంది హిందువులు.. దారి తప్పిన ఆ కమ్యూనిటీ యువకులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఇలాంటి ఘటనలు చూస్తుంటే మనసుకు బాధగా ఉంటుంది. ఇలాంటి వాటి నుంచి మనవాళ్లను మనం కాపాడుకోవాల్సిందే. లవ్ జీహాద్ చేసేలా విదేశీ నిధులు కూడా భారతదేశానికి తరలివస్తున్నాయి. అలా.. విదేశీ నిధుల తో లవ్ జీహాద్‌కు పాల్పడుతున్న ఓ వ్యక్తికి యూపీ కోర్టు జీవిత ఖైదు విధించిన వార్తా పోస్టును కూడా సోషల్ మీడియాలో చూశా. ఇక.. గోవుల సంరక్షణ మన భారతీయ ధర్మం. కానీ, మనలో ఆగ్రహాన్ని కట్టలు తెంచేలా గోవధ చేస్తున్న ముఠాలను తూలనాడా లి. వారి బారి నుంచి గోవులను రక్షించు కోవాలి. పాశ్చాత్య విద్యార్థులు భారతదే శానికి వచ్చి సంస్కృతం నేర్చుకుంటుం టే.. అసలు సంస్కృతం అంటే ఏంటో మర్చిపోతున్న దుస్థితి మన భారతీ యులది. అందుకే హిందూ ధర్మ రక్షణ కు యుద్ధాన్ని ముందుకు తీసుకెళ్లాలి.

ధర్మ పరిరక్షణకు పాటుపడుతున్న నేషనలిస్ట్ హబ్, రాకలోకం, ప్రేమ్ టాక్స్, భారత వర్ష, న్యూస్ అఖండ, ద చిత్రాగుప్త, రిఫ్లెక్షన్, హిందు జన శక్తి, శివ శక్తి, గోవింద సేవ, కృష్ణ ధర్మ రక్షణ, గోపి సనాతన సేన, రామ్ టాక్, జర్నలిస్ట్ సాయి, మౌనిక సుంకర, ఆర్ జె కిరణ్, వెంకట చాగంటి, సూర్య అకోండి, ఎంవీఆర్ శాస్త్రి, స్ట్రింగ్ తెలుగు, నారద న్యూస్ తెలుగు, సద్గురు తెలుగు, హైందవ శక్తి, హమారా ప్రసాద్, రాధ మనోహర్ దాస్, ఉగ్ర భార్గవ సేన, రాష్ట్రీయ వానర సేన, ఇండియా ఇన్ డీటెయిల్స్, మతోన్మాదం పై రామ బాణం, హిందూ ధర్మ క్షేత్రం, శ్రీ పీఠం, ప్రవీణ్ మోహన్ తెలుగు, హైందవ సైన్యం, ద గరుడ, భాస్కర్ కిల్లి, జానకి రామ్ కాస్మిక్ ట్యూబ్, ప్రశాంత్ ఫాక్ట్స్, నందూరి శ్రీనివాస్, ధర్మ గళం, హిందు జన జాగృతి సమితి, నందూరి హేమమాలిని, జాగృతి టీవీ, మదన్ గుప్తా, అజగవ, ధర్మ పోరాటం ఫణిరాజేష్, అభిమాన్య సేన, తెలుగు హిందు ఫోరమ్, వేద భరత్, భక్తి వన్, ఆనాటి చందమామ కథలు, తిరుక్షేత్రాల రక్షణ సమితి, సత్యభామ, దువ్వాడ శివప్రసాద్, నేటి రామాబాణము యూట్యూబ్ బృందాలకు నా అభివందనాలు.

మానవత్వానికి రామాయణం

రామాయణం ఎవరికో తోచక రాసిన కథో నవలో కాదు. యుద్ధానంతరం జరిగిన సన్నివేశాలను కళ్లారా చూసినట్టు గోచరించే వరాన్ని వాల్మీకి మహర్షికి చతుర్ముఖుడు ప్రసాదించాడు. ఆ ఆదృష్టాన్ని ఉపయోగించి వాల్మీకి రామాయణంలోని ప్రతీ స్పందనను ఉన్నది ఉన్నట్టు రాశారు. మానవత్వం అంటే ఎలా ఉండాలో రామాయణం అడుగడుగునా వివరిస్తుంది. అన్ని సన్నివేశాల్లోనూ మానవత్వం పరిమళిస్తుంది. జాతికి ఎప్పుడూ ఆక్రమణలు కాదు, ఆనందం పంచడం కావాలి.. ఒకరిది దోచుకోవడం కాదు, ఒకరికి ఆనందం ఎలా పంచాలనే విషయాన్ని వివరిస్తుంది. శ్రీరాముడికి దశరథుడు రాజ్యపాలన అప్పగించాలని భావించినా, కైకేయి మాత్రం భరతునికి ఇవ్వాలని కోరింది. ఇదే విషయం రాముడితో కైకేయి చెబుతుంటే, ఇందులో అంతగా సంకోచించాల్సిన, సందేహించాల్సిన అవసరం ఏముంది.. రామా అడవికి వెళ్లు అని ఒక్క మాట చెబితే చాలు సంతోషంగా వెళ్తానని శ్రీరాముడు బదులిచ్చాడు. చిత్రకూటంలో ఉన్నప్పుడు శ్రీరాముని వెదుకుంటూ భరతుడు తన సైన్యంతో వచ్చాడు. వేల మంది సైనికులు రావడంతో అడవిలో జంతువులు, పక్షులు చెల్లాచెదురయ్యాయి. దీన్ని గమనించిన రాముడు.. ఎవరైనా వేటకు వచ్చారా, ఏదైనా యాత్ర జరుగుతుందా తెలుసుకోమని లక్ష్మణుడికి చెప్పాడు. అంతట చెట్టు ఎక్కి చూసిన లక్ష్మణుడు.. భరతుడి రాకను తప్పుగా అర్థం చేసుకున్నాడు. వనవాసం అయ్యాక తిరిగి రాజ్యాన్ని అప్పగించడం ఇష్టంలేక భరతుడు మనపై దాడికి వస్తున్నాడు.. ధనస్సును సిద్ధం చేసుకుని సీతమ్మను దాచిపెట్టు అని కేకలు వేశాడు. అప్పుడు రాముడు భయం ఎందుకు లక్ష్మణా.. ఒక వస్తువుపై అత్యాశ పెంచుకున్నప్పుడు, దాన్ని దూరం చేస్తారేమోనని భయపడాలి. అలాంటిది ఆశే లేనప్పుడు భయం ఎక్కడ ఉంటుందని అన్నాడు. భరతుని గురించి నాకు తెలుసు. తనకి రాజ్యంపై కాంక్ష ఉందని నీవు భావిస్తే, నాతోపాటు తనను వసవాసానికి రమ్మంటా, నీవు వెళ్లి రాజ్యాన్ని పాలించు అని చెప్పాడు. శ్రీరాముడి మాటలకు వెంటనే సిగ్గుతో తల దించుకున్న లక్ష్మణుడు పశ్చాత్తాపడ్డాడు. అయితే లక్ష్మణుడికి రాజ్యంపై ఆశ కాదు, రాముడిపై ప్రేమాతిశయం. మనం చుట్టూ ఉన్న వారితో ఎలా ప్రవర్తించాలో రామాయణం తెలియజేస్తుంది. అందుకే దీనిని ఇతిహాస శ్రేష్ఠం అని అంటారు

సనాతన ధర్మంపై చర్చ అవసరమా?

తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో హిందూ ధర్మం అనేది రాజకీయ అంశంగా మారింది. సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పూనుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇచ్చిన పిలుపు నేపథ్యంలో అసలు సనాతన ధర్మం అంటే ఏమిటి? అన్న ప్రశ్న చాలా మందిలో తలెత్తింది. ఈ నేపథ్యంలో సనాతన ధర్మాన్ని మళ్లీ ముందుకు తీసుకురావడానికి తగిన సమయం ఇది.

మంగళారపు లక్ష్మణ్

అది హిందూ మతం అని ప్రచారం కాకుండా చూడటం చాలా ముఖ్యం, ఎందుకంటే అది హిందూ మతం కాదు. హిందూ మతం అనే ఆలోచన ఒక విదేశీ ఆలోచన. 350 ఏళ్ల క్రితం బ్రిటిష్ వాళ్లు సనాతన ధర్మాన్ని హిందూమతంగా పిలవడం మొదలు పెట్టారు. అప్పటినుండి సనాతన ధర్మాన్ని మనం కూడా హిందూ మతముగా పరిగణించటం మొదలు పెట్టాం. ఆ ఆలోచన ఇంతకుముందు ఈ దేశంలో ఎప్పుడూ లేదు. హిందూ అనే పదం ఒక భౌగోళిక గుర్తింపు నుండి వచ్చింది. హిమాలయాలు, ఇందుసాగరం మధ్య ఉన్న ప్రదేశాన్ని హిందూగా పిలిచారు. కాబట్టి సనాతన ధర్మాన్ని మళ్లీ ముందుకు తీసుకురావడానికి తగిన సమయం ఇది. అది హిందూ మతం అని ప్రచారం చేయకుండా చూడటం చాలా ముఖ్యం.

ఓ సందర్భంలో సద్గురు మాట్లాడుతూ.. భారతదేశంలో పుట్టిన ఒక వానపాముని ఒక హిందూ వానపాము అని అన్నారు. దాంతో ఆయనపై జాతీయ మీడియాలో పెద్ద వివాదం రాజుకుంది. దీంతో ఆయన ఆఫ్రికాలో పుట్టిన ఏనుగును ఆఫ్రికన్ ఏనుగు అని ఎలా అంటామో.. అలాగే హిందూస్థాన్‌లో పుట్టిన ఒక వానపామును హిందూ వానపాము అని బదులిచ్చారు. ఒక్క జీవితో సంబంధం లేకుండా.. హిందూస్థాన్‌లో పుట్టిన అన్ని ప్రాణులు హిందూ జాతులే అని ఆయన భావన. సరిగ్గా ఇదే ప్రతి ఒక్కరు అవగతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. భారతదేశం హిమాలయాల నుంచి హిందూ మహా సముద్రం వరకు విస్తరించి ఉంది. దాదాపు 6–8 వేల ఏళ్ల పాటు మన సొంత మేధాశక్తితో ఆధ్యాత్మిక భావనను పెంచుకున్నాం. అన్ని గుణాలను సాధించాం. అన్ని రంగాల్లో స్వయం అభివృద్ధి సాధించాం. గణితం దగ్గరి నుంచి ఖగోళ శాస్త్రం వరకు అన్ని రంగాల్లో హిందూస్థాన్ అఖండ వైభవాన్ని సాధించింది. హిందూ అనేది భౌగోళిక అంశం. ఇక్కడి సంస్కృతి హిందూ సంస్కృతి. ఆ సంస్కృతియే సనాతన ధర్మం.

అంటే.. సనాతన ధర్మం అనేది హిందూదేశ ప్రజల జీవన విధానాన్ని సూచిస్తుంది. ఆత్మ (తనంతన తానుగా), ఆధ్యాత్మిక గుర్తింపు ప్రకారం నిర్వహించే విధులే సనాతన ధర్మ నియమాలు. నిజాయితీ, హాని చేయకపోవడం, స్వచ్ఛత, సద్భావన, దయ, సహనం, ఆత్మనిగ్రహం, దాతృత్వం, సన్యాసం వంటి గుణాలు సనాతన ధర్మంలో ఉన్నాయి. సనాతన ధర్మానికి వైదిక ధర్మము అంటే వేదాల నుండి పుట్టిన ధర్మము, ఆర్య ధర్మము – ఆర్యులు పాటించే ధర్మము, మానవ ధర్మము మానవులు ఆచరించే ధర్మము అనికూడా రూపాంతరాలు ఉన్నాయి. సనాతన అంటే శాశ్వతమైన, పురాతనమైనదని కూడా అర్థాలున్నవి. హిందు అనే పదము పూర్వము పారసీకులు సింధూ నదిని హిందూ గా పలికేవారు వారి భాషలో 'శ్' ను 'హెచ్' గ పలికేవారు. సింధూ నదికి తూర్పున నివసించేవారిని హిందువులుగా పిలిచేవారు. సనాతన ధర్మము అంటే ధర్మ పరాయణమైన ఆచారాలు అని అంటారు. ఎందుకంటే ఇక్కడివారు అనేక దేవతలు, అనేక శాస్త్రాలు, అనేక సంప్రదాయాలను పాటిస్తారు కాబట్టి. భారతదేశపు మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ హిందూయిజం అంటే ఒక మతము కాదు, అది ఒక జీవన విధానం అని చెప్పారు. ఆ లెక్కన సనాతన ధర్మములో ప్రజలకు మోక్షసాధనలో స్వేచ్ఛ వుంది. ఆ స్వేచ్ఛను కాపాడుకోవాల్సిన సందర్భం ఇప్పుడు వచ్చింది. అందుకే సనాతన ధర్మంపై చర్చ అవసరమే. సనాతన ధర్మ బోర్డు పెట్టే దిశగా చర్చలూ అవసరమే.

OWNED, PUBLISHED AND PRINTED BY **TIRUMALASHETTY RAMACHANDRA RAO**, PRINTED AT VAIBHAV ART PRINTERS, #11-5-419, RED HILLS, LAKADIKAPOOL, HYDERABAD500004, TELANGANA, PUBLISHED AT 6-1-628/4/7, MARKET ROAD, KHIRATABAD, HYDERABAD-4, TELANGANA EDITOR : **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NUMBER: APTEL/2008/26409, CELL: 9666711515, EMAIL: rhushinews@gmail.com